VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలంకు	22-00	....	29-00
3 నెలంకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

703297

సంపుటి 20 సంచిక 125 | విజయవాడ 11-8-1970 మంగళవారం | 6 పేజీలు 12 పై.

తమిళనాడ్‌లో 4168 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అరెస్టు

మద్రాసు, ఆగస్టు 10

భూ పోరాటం సందర్భంగా యీ రోజు మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 4168మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను అరెస్టు చేశారు.

దేవరకొండలో 6 వేలమందితో చారిత్రాత్మక ప్రదర్శన

పట్టణమంతా అరుణపతాకాలమయం: ఆగస్టు 15న భూఆక్రమణలకు సన్నాహం

హైదరాబాద్, ఆగస్టు 10

భూముల ఆక్రమణ దినోత్సవం సందర్భంగా నిన్న దేవరకొండలో ఆరువేల మందితో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది.

భూములుయిస్తే పండిస్తాం, భూపోరాటం వర్ధిల్లాలి, భూస్వాముల మిగులు భూములు పంచాలి, అడవి బంజర్లు ఆక్రమించండి అనే నినాదాలతో పట్టణం ప్రతిధ్వనించింది.

ఈ ప్రదర్శనలో కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, యువజనసమాఖ్య, ట్రేడ్ యూనియన్లు మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రదర్శనకు అగ్రభాగాన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖర రెడ్డి, తాలూకారైతుసంఘ నాయకులు శ్రీ పల్లా వర్తమానరెడ్డి, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ వి. నారాయణరావు నడిచారు.

ప్రతి ఒక్కడు ఎర్ర జెండా ధరించి ముందుకు నడుస్తున్న దృశ్యం, అడుగు సముద్రం కదలినట్లు గోచరించింది. దిస్సుడు, కొమ్ము బూరలు మోగించుకు మరింత వన్నె తెచ్చాయి.

ప్రదర్శన పార్టీఆఫీసునుండి ప్రారంభమై ఆర్. టి. సి. డిపో, వడ్డెరవాడ, గాంధీ నగర్ గుండా వెళ్ళింది.

అనంతరం ఆర్. టి. సి. మైదానంలో 10 వేల మందితో బహిరంగ సభ జరిగింది.

సభకు తాలూకా రైతు నాయకుడు శ్రీ మల్లన్న అధ్యక్షత వహించారు.

శ్రీ రాజశేఖర్ ప్రసంగం

సభలో శ్రీ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ 23 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ సంస్కరణలను అమలు పెట్టడంలో విఫలమైందని కమ్యూనిస్టుపార్టీ తనకు గల రైతుశక్తితో ఈ ఉద్యమం ప్రారంభించిందనీ, ఈ ఉద్యమానికి గ్రామీణ ప్రజా అండ వున్నందువల్ల ప్రభుత్వ అణచివేత విధానాలు ఉద్యమాన్ని నిరోధించలేవనీ, అంతేకాకుండా ఇది ఇంకా ఉధృత రూపం ధరించగలదని అన్నారు.

తమిళనాడులో డి. ఎం. కె. ప్రభుత్వం నిర్బంధించి కమ్యూనిస్టుకార్యకర్తలను అరెస్టు చేస్తున్న ఘటనలను ఖండిస్తూ అది అవివేకమైన చర్య అని విమర్శించారు.

బీహార్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, తదితర రాష్ట్రాలలో జరుగుతున్న పోరాటాన్ని సంక్షిప్తంగా వివరిస్తూ, ప్రజలు భూఆక్రమణ

(మిగతా 2వ పేజీలో)

చీరాలలో 600 మంది ప్రదర్శన

చీరాల, ఆగస్టు 10

ఒంగోలుజిల్లా చీరాలలో నిన్న సాయంత్రం కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టు పార్టీల ఆధ్వర్యాన ప్రదర్శన 600 మందితో ప్రదర్శన జరిగింది.

భూ పోరాటం సందర్భంగా రెండు పార్టీలు సంయుక్తంగా నిర్వహించిన యీ ప్రదర్శన ప్రజలను ఆకర్షించింది. భూ పోరాటం వర్ధిల్లాలి, అడవి బంజర్లు పేదలకివ్వాలి, పోలీసుల నిర్బంధకాండ నశించాలి అంటూ ప్రదర్శనలు నినాదాలు చేశారు.

ప్రదర్శన అనంతరం గోపాల పార్కులో 2 వేల మందితో జరిగిన బహిరంగ సభకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయ

భూ పోరాటనిధికి రు 1100 విరాళం

భూఆక్రమణ పోరాట కార్యాచరణ కమిటీ ఏలూరునందుకుని భూ పోరాటనిధికి శ్రీ కాళ్లకూరి లక్ష్మీనారాయణ రు. 1000 లు, శ్రీ కోట రాముడు రు. 100 లు విరాళం ప్రకటించారు.

కడు శ్రీ కోదండరాములు అధ్యక్షతవహించారు. భూ ఆక్రమణ పోరాట కార్యాచరణ సమితి కన్వీనర్ శ్రీ యల్లమందారెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ రెండు పార్టీలు ఐక్యంగా ప్రదర్శనను, బహిరంగ సభను ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. దేశం మొదలు వున్న ప్రజానమైన సమస్యల పరిష్కారానికి కీలకమైన భూ సమస్య పరిష్కారంకావాలని శ్రీ యల్లమందారెడ్డి అన్నారు.

తరువాత రాష్ట్ర యస్. యస్. పి. కార్యదర్శి శ్రీ తుమ్మల చౌదరి ప్రసంగిస్తూ, భూ

(మిగతా 2వ పేజీలో)



భూపోరాట సందర్భంగా విజయవాడలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన ప్రదర్శన.

భూ సంస్కరణల వైఫల్యానికి ముఖ్యమంత్రులే కారకులు

కాంగ్రెస్‌లోని బడా భూస్వాముల ఆధిపత్య పాత్రపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో పలువురి నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

భూ సంస్కరణలపట్ల పలు రాష్ట్ర ముఖ్య మంత్రులు చిత్తశుద్ధితో వ్యవహరించనందువల్లనే అవి అమలు జరుగలేదని నేడు మూడవరోజు భూ సంస్కరణలపై జరిగిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో పలువురు విమర్శించారు.

కాంగ్రెస్‌పార్టీలో అత్యధికులు భూస్వాములు వున్నందువల్లనే ఇవి అమలు జరపటం లేదని, ఎటువంటి ప్రతిపాద వ్యవసాయ సంస్కరణనైనా దాని వ్యతిరేకిస్తున్నారని సభ్యులు వివరించారు.

భూ ఆక్రమణ ఉద్యమం నైతికంగా సక్రమమైనదనని మైసూరుకు చెందిన శ్రీ ఎం. వి. కృష్ణప్ప (మైసూరు మాజీ రెవిన్యూ మంత్రి) అన్నారు.

నిర్ణీత భూమికన్నా ఎక్కువభూమి కలిగి వున్నవారిని పార్టీనుంచి తొలగించాలని శ్రీయుతులు షుజాత్ ముఖర్జీ, నావల్ కిశోర్ శర్మ అన్నారు.

భూ సంస్కరణలవల్ల శల్యపారత్యం వహిస్తున్నది కాంగ్రెసులోని స్వార్థపరులేనని శ్రీ ముఖర్జీ అన్నారు.

ఢిల్లీ ఎ. ఐ. సి. సి. ప్రకటించిన నిర్దేశాలు ధనిక వర్గాలకు ఆగ్రహం కల్గించాయని, వాటిని అమలు పరచినచో పార్టీకి దళిత వర్గాల మద్దతు లభించదని బీహార్‌కు చెందిన శ్రీ తులీ మహాన్ రామ్ అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో అంతర్యుద్ధం నివారించడానికి తక్షణమే భూసంస్కరణలను అమలుపరచాలని మైసూరుకు చెందిన శ్రీ ఎం. వి. కృష్ణప్ప అన్నారు.

రాజస్థాన్‌కు చెందిన శ్రీ నావల్ కిశోర్ మాట్లాడుతూ తమ రాష్ట్రంలోనే పేలాది ఎకరాల రాజాల ఆక్రమణలో వుందని వాడ ఏ విధంగానూ ఉపయోగించడం లేదని అన్నారు.

ఉన్నతాధికారులకు కూడా విస్తృతంగా భూములు వున్నాయని వారు భూస్వాములతో కుమ్మక్కై భూ సంస్కరణలకు స్వస్తి చెపుతున్నారని ఆయన అన్నారు.

జగ్ జీవన్ రామ్ భూముల ఆక్రమణ

బీహార్, ఆగస్టు 10

ఇక్కడికి దగ్గరలో వంతి కిష్కింధ వద్ద కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్ జీవన్ రామ్ భూములను యస్. యస్. పి వారంటీలు ఇందర మొదటి ఆక్రమించింది.

వారంటీలు అక్కడ తమ పార్టీ జెండాలను పాతారు.

ఇళ్ళ స్థలాలకు ఆరుగురు మంత్రుల అర్జీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10

ఢిల్లీలో ఇళ్ళస్థలాలకు అర్జీలు పెట్టుకొన్నవారిలో ఆరుగురు మంత్రులుకూడా వున్నారు.

61 మంది పార్లమెంటు సభ్యులతోపాటు న్యాయశాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్య కమ్యూనికేషన్ల స్టేట్ మంత్రి శ్రీ షేర్ సింగ్, కార్మికశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామనాథ్ కోవింద్, పెట్రోలియం, రసాయనాల స్టేట్ మంత్రి శ్రీ నీలకంఠసింగ్, రైల్వేడిప్యూటీ మంత్రి శ్రీ యూనస్ సలీం, విదేశ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్, దరఖాస్తు పెట్టుకున్నారని శ్రీ రామ్ వకీల్ కార్యదర్శి శ్రీ కె. లిఖిత పూర్వకంగా యిచ్చిన సమాచారంలో వుంది.

పంజాబ్‌లో అరెస్టుల సంఖ్య 295 కు పెరుగుదల

చండీగఢ్, ఆగస్టు 10

కమ్యూనిస్టుపార్టీ సాగిస్తున్న భూ ఆక్రమణకార్యక్రమం సంబంధంగా నిన్న మధ్యాహ్నం వరకు మాత్రమే, కపూర్తలా, లూధియానా జిల్లాల్లో మరో 95 మంది అరెస్టయ్యారు.

దీనితో మొత్తం యిప్పటి వరకు అరెస్టయిన వారి సంఖ్య 295 కు పెరిగిందని రాష్ట్ర కేంద్ర కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

పార్లమెంటు సభ్యులు శ్రీ భోలాప్రసాద్ అరెస్టు

బీహార్‌లో భూ ఆక్రమణ సందర్భంగా

పాట్నా, ఆగస్టు 10

భూ పోరాట సందర్భంలో నిన్న కమ్యూనిస్టు నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ భోలాప్రసాద్ నాయకత్వాన మాంఘీర్ జిల్లాలో 300 మంది కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేశారు. గయా, షహాబాద్, సరన్ జిల్లాల్లో యిదే రోజున మరో 168 మందిని పోలీసులు అరెస్టుచేశారు.

ఈరోజు ఉదయం ఇక్కడ కలిసిన వార్తల ప్రకారం నిన్న జరిగిన భూ ఆక్రమణ ఉద్యమం సందర్భంగా ఈ అరెస్టులు జరిగినట్లుతెలుస్తున్నది.

మాంఘీర్ జిల్లాలోని ఛాతా గ్రామంలో వంద ఎకరాల భూమిని ఆక్రమించుకునేందుకు వెళ్ళిన దళానికి శ్రీ భోలాప్రసాద్ నాయకత్వం వహించారు.

మాంఘీర్ జిల్లాలోని బజాన్‌పూర్‌క్షేత్రం వద్ద భూ ఆక్రమణదార్లపై భూస్వాములే మొదట కాల్పులు జరిపారని బీహార్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శివర్గం తెలిపింది. ఈ కాల్పుల సందర్భంగా ముగ్గురు కార్యకర్తలు గాయపడ్డారు.

రణాన్‌పూర్ దగ్గరలోవున్న గోవిందపూర్ గ్రామంలో భూములేని పేదలు గుడిసెలపై భూస్వాములు దాడి చేశారని కార్యదర్శి వర్గం పేర్కొన్నది. దాడిలో కార్మికులు గాయపడ్డారు, వారిని ఆస్పత్రిలో చేర్చించారు.

రణాన్‌పూర్ గ్రామంలో నిన్న జరిగిన భూ ఆక్రమణోద్యమానికి పార్లమెంటు

(మిగతా 2వ పేజీలో)

వెయ్యి మంది ప్రదర్శన

సూర్యాపేట, ఆగస్టు 10

సూర్యాపేటలో నిన్న మధ్యాహ్నం 2 గంటలకు వెయ్యిమందికి పైగా భూమిలేని పేదలు నగర వీధులలో ప్రదర్శన జరిపారు.

కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం, ట్రేడ్ యూనియన్లు, పాఠశాలలో పనిచేసే డి. యం. కె. కార్యకర్తల ఆధ్వర్యాన ఈ ప్రదర్శన జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దర్శనాలి, దేవులపల్లి రామచంద్రరావు, గాలి వెంకటయ్య, తాపీ సత్యనారాయణ, బానల గోపయ్య, బి. వీరయ్య, జంటి స్వామి (డి. ఎం. కె.) లు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

దున్నేవాడికి భూమి యివ్వాలి, యింత్ల స్థలాలు కేటాయించాలి, భూస్వామ్య వ్యవస్థ నశించాలి అంటూ ప్రదర్శనలు నినాదాలు యిచ్చారు.

ప్రదర్శన అనంతరం గాంధీ పార్కులో జరిగిన సభకు శ్రీ రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీ దర్శనాలి సభలో ప్రసంగిస్తూ పట్ట ప్రాధాన్యతను వివరించారు.

తరువాత ప్రదర్శకులు మెమొరాండాలను తహసీల్దారుకు అందజేశారు.

ప్రదర్శనలో పాల్గొనేందుకు మొదట అంగీకరించిన మార్క్సిస్టుపార్టీవారు మాత్రం ప్రదర్శనలో పాల్గొనకపోవడమే కాకుండా, ప్రజల ప్రదర్శనలో పాల్గొనకుండా చేసేందుకు ప్రయత్నం చేశారు.

ముఖ్యమంత్రి అవాస్తవ ప్రకటన

పంపకానికి బంజర్లు లేవన్న వ్యాఖ్యలపై వై. వి. కృష్ణారావు విమర్శ

విజయవాడ, ఆగస్టు 10

సాగుకు లాయకైన భూములన్నింటిని పంపిణీ చేయటం జరిగిందని ముఖ్యమంత్రి నిన్న వాస్తవం కాదని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వై.వి. కృష్ణారావు నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

రెవెన్యూశాఖ అంచనాల ప్రకారం అనువర లక్షల యకరాలను ముమ్మర పంపిణీ కార్యక్రమం క్రింద పంపిణీ చేయటం జరిగింది. యింకా మరొక 8 లక్షల యకరాల భూమిని పంపిణీ చేయవలసివున్నదని శ్రీ కృష్ణారావు తెలియచేశారు. పంపిణీ చేయవలసివున్న 8 లక్షల ఎకరాల్లో ప్రాజెక్టుక్రింద వున్నటువంటి రిజర్వు పారెస్టుక్రింద తేల్చిన లక్షలాది యకరాలు చేర్చలేదు. రిజర్వు పారెస్టు క్రింద లక్షలాది ఎకరాలలో తుప్పలు మినహా అడవిలేదు. వ్యక్తులకు లీజుకిచ్చిన భూములు కూడ వున్నాయి. తెలంగాణాలో గైరాన్ భూములలో 5 శాతం రిజర్వేషన్లను తీసివేస్తే అనేక లక్షల ఎకరాల భూమి పంపకానికి లభిస్తుంది.

ఈ కేటగిరీక్రింద వున్న భూములన్నిటిని పరిశీలనకు తీసుకుంటే పంపిణీ చేసేందుకు ఇంకా 45.50 లక్షల యకరాల భూమి లభిస్తుంది.

పంపకార్యక్రమం ప్రభుత్వం ఉత్తర్వు చేసినప్పటికీ ప్రభుత్వ భూములను ఆక్రమించుకొన్న భూస్వాములు యింతవరకు భూములనుండి తొలగిండలేదని శ్రీ కృష్ణారావు అన్నారు.

ఇతర రాష్ట్రాలలో భూ ఆక్రమణ ఉద్యమం కొనసాగుతున్నది కాబట్టి మన రాష్ట్రంలో కూడా భూ ఆక్రమణ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగిందని ముఖ్యమంత్రి అనడం పై పరిస్థితులను చూస్తే హాస్యాస్పదంగా కనపడుతున్నదని శ్రీ కృష్ణారావు అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం సంయుక్తంగా ప్రారంభించిన భూ ఆక్రమణ ఉద్యమంపై ముఖ్యమంత్రి నిన్న గుడివాడలో చేసిన వ్యాఖ్యలవల్ల శ్రీకృష్ణారావు తన ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు.

ఈ భూములన్నింటిని భూమిలేని పేదలకు

క్లాక్ టవరువద్ద బహిరంగసభ

హైదరాబాద్, ఆగస్టు 10

పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన, భూ ఆక్రమణ ఉద్యమాన్ని బలపరుస్తూ నేటి సాయంత్రం, సుల్తాన్ బజార్ క్లాక్ టవర్ వద్ద బహిరంగసభ జరిగింది.

నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ అమ్మంకోరామ్ అధ్యక్షత వహించారు.

సభలో హైద్రాబాద్ నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నరసయ్య, నగర సమితి సభ్యుడు శ్రీ మొహమ్మద్ సేన్, నగర యువజన సమాఖ్య నగర కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి ప్రసంగించారు.

ప్రభుత్వ భూమిని వేలాది ఎకరాలు పట్టి వ్యతిరేకంగా ఆక్రమించుకున్న బడా భూస్వాములపట్ల మెతకదనం చూపుతూ పేద రైతులు వ్యవసాయ కూలీలు ఇండ్లపట్టా భూముల ఆక్రమణకై సమాయత్తమైతే పేద రైతులు, కూలీలపైన ప్రభుత్వం నిర్బంధ కాండను జరపడాన్ని శ్రీ మహేంద్ర విమర్శించారు.

అలాగే ఇండ్ల వసతిలేని పేదలు నగరంలో వందలాది ఎకరాలు వ్యవసాయాన్ని విడిచి భూములను ఆక్రమించే ఉద్యమాన్ని కూడా కమ్యూనిస్టుపార్టీ జరపవలసిందని చెప్పారు.

భూ ఆక్రమణ పోరాటం ప్రతిపాద వ్యవసాయ సంస్కరణలను దారితీస్తుందని పేద రాజకీయాలకు ప్రతీకశక్తులను కలిగిన సామాజిక పునాదిని తొలగించడానికి దారి తీస్తుందని శ్రీ మొహమ్మద్ సేన్ అన్నారు.

ప్రదర్శనకు సోషలిస్టు ఉద్యమానికి కీలక సమస్య అయిన ఈ భూ పోరాటాన్ని అభివృద్ధి కావించవలసిందిగా జనసమర్థనలని మొహమ్మద్ సేన్ విజ్ఞప్తి చేశారు.

పేద రైతులు, వ్యవసాయ కార్మికులు సాగిస్తున్న పోరాటానికి కార్మిక వర్గం తమ యావద్శక్తిని వినియోగించి తోడ్పడాలని శ్రీ అంకోరామ్ విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు 15 న మైసూరు కోట భూముల ఆక్రమణ

బెంగుళూరు, ఆగస్టు 10

బెంగుళూరులో మైసూరు మహారాజాకోట ఆవరణలో ఉన్న బంజరు భూములను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఆగస్టు 15 వ తేదీన ఆక్రమిస్తారని మైసూరు రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పి. రామన్ నేడిక్కడ తెలిపారు.

జూలై 1 వ తేదీనుండి రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించిన భూ ఆక్రమణ ఉద్యమం, మైసూరులోని బీదర్, గుల్బర్గా, దక్షిణ కన్నడాలలో విస్తరించండి తీవ్రతరం చేయబడిందని ఆయన అన్నారు.

మైసూరులో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలందరూ ఆగస్టు 15 న ప్రదర్శనను బహిరంగసభను జరపవలసిందని ఆయన తెలిపారు. మైసూరు భూసంస్కరణల చట్టాన్ని తగు సవరణలతో రక్షణం అమలు జరపాలని అడుగుతుంది. ప్రభుత్వ భూములను భూమిలేని వ్యవసాయ కార్మికులకు పంచాలని డిమాండ్ చేస్తారు. భూసంస్కరణల సహాయంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలను రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం యివ్వాలని డిమాండ్ చేస్తారు.

రాజా వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు కళాశాల
చరణికోట — అమరావతి, గుంటూరుజిల్లా.
ముఖ్య ప్రకటన
యూనివర్శిటీ నిబంధనల ప్రకారము తగిన సంఖ్యలో అభ్యర్థులు ప్రవేశము కోరినచో పి. యు. సి. తరగతులు కొనసాగింపబడును.
అప్లికేషన్ల ముగింపు తేది: 17-8-70
(సం.) బండ్ల మూడి సుబ్బయ్య, కాలేజీ కమిటీ అధ్యక్షుడు.

విశాలాంధ్ర
స్వాతంత్ర్య దినోత్సవ
ప్రత్యేక సంచిక
ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా "విశాలాంధ్ర" ప్రత్యేక సంచికగా చాలా ఆకర్షణీయంగా వెలువడుతుంది
వ్యాపారస్తులకు తమ వ్యాపారాభివృద్ధికి ఈ ప్రత్యేక సంచిక బాగా ఉపయోగపడుతుంది
లోగడమాదిరిగానే ప్రకటనకర్తలు యీ ప్రత్యేక సంచికకు తమ సహకారాన్ని అందించగలరని ఆశిస్తున్నాం.
పాఠకులు, ఏజెంట్లు తమతమ కాపీలను ముందుగా రిజర్వుచేసుకోగోర్తాం
— మేనేజరు





భూ సంస్కరణల వైఫల్యం పలితమే భూఆక్రమణోద్యమం

ఢిల్లీ సభలో శ్రీయుతులు డాంగే, రాజేశ్వరరావు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

భూమిలేని పేదరైతాంగానికి భూమి ఇవ్వడంలో దేశంలోని భూ సంస్కరణల చట్టాలు ఘోరంగా విఫలమైన పరిస్థితిలో తమ పార్టీ భూ ఆక్రమణ పోరాటానికి తన్నుపరిగా భూమికోసం వచ్చిందని కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే నేటి రాత్రి ఇక్కడ చెప్పారు.

భూమిలేని పేదలకు తమ మిగులు భూమి పంచిపెట్టడం భూస్వాములకు సబ్సిడీలివ్వడంలో అదార్యవినోదాభావే భూదానోద్యమం కూడా విఫలమైందని ఆయన చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ - ఖేరీలోని నిర్లా క్షేత్రాన్ని ఆక్రమించడానికి బయలు దేరి పోయేముందు నేటి రాత్రి పాత ఢిల్లీలో పెద్ద బహిరంగసభలో శ్రీ డాంగే ప్రసంగించారు.

జమీందారులు అక్రమంగా ఆక్రమించుకున్న భూమిని, తమ గుప్త ధనాన్ని చెలామణీ చేసుకోనేందుకు బిడా పారిశ్రామిక వేత్తలు ప్రారంభించిన క్షేత్రాలను ఆక్రమించుకోనేందుకు వామపక్ష పార్టీలన్నింటి ఐక్యసంఘటనకు కమ్యూనిస్టుపార్టీ పిలుపు యిచ్చిందని ఆయన చెప్పారు.

14 వాణిజ్య బ్యాంకుల జాతీయకరణ అనంతరంవ్యవసాయదారులకు పెద్ద మేలేమీ జరగలేదు. వాటి రుణ విధానాలు మారలేదు. ఆహార ధాన్యాలను విల్వ చేసి, లాభాలు గడించే వారికి పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వడాన్ని కొనసాగిస్తున్నది. దీనివల్ల వాణిజ్యవేత్త, వడ్డీవ్యాపారి పెట్టే బాధలకు రైతులు గురికావుతూనే వున్నారని ఆయన అన్నారు.

అంతకు ముందు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు మాట్లాడుతూ, భూసంస్కరణల విషయంలో కాంగ్రెసు, కాంగ్రెసేతర ప్రభుత్వాల మాటలకు, ఆచరణకు మధ్యవున్న వ్యత్యాసం పరిశీలిస్తే భూ ఉద్యమం అని చెప్పారు.

అహింసాయుతంగా భూ ఉద్యమం జరపాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన ప్రకటనను స్వాగతిస్తూ, తమ పార్టీ వారింటిల్లు చేబూనుతున్న ఆయుధాలు జమీందార్ల దాడులనుండి ఆత్మరక్షణకు మాత్రమేనని చెప్పారు.

ఆగస్టు 14 న బిర్లాక్షేత్రం ఆక్రమణ

శ్రీ డాంగే నాయకత్వాన

లక్నో, ఆగస్టు 9

ఉత్తరప్రదేశ్‌లో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన గత మాసంలో భూ ఆక్రమణోద్యమం ప్రారంభమైంది.

లఖింపూర్ జిల్లాలోని బిర్లాల క్షేత్రాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ డాంగే నాయకత్వాన 4 వేలమంది కార్యకర్తలు ఆగస్టు 14 న ఆక్రమిస్తారు.

రాజమండ్రిలో

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, ఆగస్టు 10

భూపోరాటంలో భాగంగా రాజమండ్రిలో 28 మంది ఇట్టు, బండ్ల, మహేంద్ర కార్మికులు విశేషన స్థలాలను ఆక్రమించారు.

28 వ వార్డులోని భాగీరథ వున్న మున్సిపల్ ప్రాంతాన్ని వీరు ఆక్రమించారు. ఆక్రమించిన వీరంతా యిందు నిర్మించుకుంటున్నారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి యీ ఆక్రమణ పోరాటానికి నాయకత్వం వహించింది.

భూఆక్రమణపోరాటం నిరోధానికి జనసంఘ్ ఎత్తుగడ

(బి. పి. ఎ. విలేకరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 10

బీహారులో కమ్యూనిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి. లు ప్రారంభించిన భూ ఆక్రమణ ఉద్యమాన్ని ఎదుర్కోవాలని జనసంఘం నాయకత్వం ఎత్తకాలు తయారు చేస్తున్నది.

భూ ఆక్రమణ పోరాటాన్ని ఎదుర్కోవటంలో బీహార్ పరీక్షకేంద్రం కావాలని నాయకత్వం భావిస్తున్నది.

వామపక్షాలు ప్రారంభించిన భూఆక్రమణ పోరాటం వలన "సమాజకర వలితాలు" సంభవించవచ్చని జనసంఘ్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

అయితే భూ ఆక్రమణను విరోధించే ప్రయత్నాలను జనసంఘ్ ఒక్కటీచేయలేదు.

స్వతంత్ర పార్టీ, జనసంఘంతోబాటు కాంగ్రెసులోని కొన్ని శక్తులు గూడా జనసంఘ్ ప్రయత్నాలకు తోడ్పడ వచ్చు.

వివిధ కారణాలమూలంగా భూ ఆక్రమణ విరోధ ప్రయత్నాలకు బీహార్‌ను పరీక్షా కేంద్రంగా చేయాలని జనసంఘం భావిస్తున్నది.

బీహార్‌లోని గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుతమున్న భూమి హక్కులను రక్షించుటకు కొందరికి బాగా ఆకట్టవచ్చు.

కమ్యూనిస్టుపార్టీ తలపెట్టిన భూఆక్రమణ పోరాటం బీహార్‌లో పెద్దఎత్తున ఉండగలదని జనసంఘ్ భావిస్తున్నది.

బీహార్‌లో విజయం సాధిస్తే ఇతర రాష్ట్రాలలో భూ ఆక్రమణను తేలికగా విరోధించవచ్చని జనసంఘ్ భావిస్తున్నది.

దేవరకొండలో ప్రదర్శన

(1వ పేజీ తరువాయి)

ఉద్యమంలో ధైర్యంతోనూ, దృఢదీక్షతోనూ పాల్గొనాలని శ్రీ రాజశేఖర్ ఉద్బోధించారు.

భూ ఆక్రమ పోరాట వార్తలను గుప్త పత్రికలు వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదారి పట్టించటానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన అన్నారు.

గత సంవత్సరం 8 వేల ఎకరాల ఆక్రమణ

దేవరకొండ తాలూకాలో గత సంవత్సరం 8 వేల ఎకరాల భూమి ఆక్రమించడం తరిగిందని తమ ప్రసంగంలో శ్రీ వల్లా నర్సారెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం జరుగుతున్న ఆక్రమణ పోరాటంలో దీనికి కృతోత్సాహంతో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. రామశర్మ పోరాట కార్యక్రమ పథకాన్ని వివరించారు.

గొనబోయినపల్లి, వడమటపల్లి, వావిళ్లకొలె, ఇదరపల్లి, సూరపల్లి తదితర గ్రామాలలో మిగిలిన బంజరు, అటవీభూములను చదలావడి అవుతున్నవారిని ఆగస్టు 15 న ఆక్రమించాలని విజ్ఞప్తి చేశారు.

వర్షం కురుస్తున్నప్పటికీ దాదాపు 70 గ్రామాలనుండివచ్చిన ప్రజలు, నాయకులు ప్రసంగాలను సావధానంగా విన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం, హైదేవ్ యూనియన్, ఇన్స్పెక్షన్ బంగ్లా ఎంప్లాయీస్ యూనియన్, యూ వి జన సమాఖ్య శివరామగూడెం, ఎండాన్మెంటు లాండ్ అక్యుపెంట్స్ యూనియన్ శ్రీ రాజశేఖర్‌ను పువ్వు మాలాంకృతుని గావించారు.

తదనంతర రాత్రి జరిగిన తాలూకా కమ్యూనిస్టు సమితి జనరల్ బాడీ సమావేశంలో శ్రీ రాజశేఖర దేశంలోని రాజకీయ పరిస్థితిని గురించి వివరించారు.

3 వేల ఎకరాల ఆక్రమణకు నిర్ణయం

దేవరకొండ కమ్యూనిస్టు సమితి చే

దేవరకొండ, ఆగస్టు 10

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకాలోని 10 గ్రామాల్లో ఎవరికీ చెల్లులేని 3 వేల ఎకరాల అటవీ భూములను ఆక్రమించుటకు యీనెల 15న దఫాలుగా బయలుదేరాలని, కార్యకర్తలంతా చురుకుగా పోరాటంలో పాల్గొనాలని తాలూకా కమ్యూనిస్టు సమితి ఒక తీర్మానం చేసింది.

నల్గొండజిల్లా దేవరకొండ తాలూకా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం ఈ నెల 3 వ తేదీన అంబటివారి గూడెంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ వై. పెద్దయ్య అధ్యక్షతన జరిగింది. మొత్తం 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

తాలూకా రైతు సంఘ నాయకులు వందాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వల్లా నర్సారెడ్డి అమలు పథకాన్ని ఎగువేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. దర్శనికం రాజీయ రిపోర్టిచ్చారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. రామశర్మ తమ వివేదికను ప్రవేశపెట్టారు. గత సంవత్సరం తాలూకాలోని 70 గ్రామాల్లో 3 వేల కుటుంబాలు 8 వేల ఎకరాల చెల్లులేని అటవీబంజర్లను, ఖాళీ ప్రభుత్వ భూములను ఆక్రమించారన్నారు.

ఇంకా 6 గ్రామాల రైతులపై కేసులు నడుస్తున్నాయి. దేశవ్యాపిత భూ పోరాటానికై యిచ్చిన పిలుపు ననుసరించి పై నిర్ణయం తీసుకోవలిసిందన్నారు.

2 వేల మందితో బహిరంగసభ

తదనంతరం 2 వేల మందితో జరిగిన బహిరంగ సభకు తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ పి. మల్లయ్య అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు వల్లా నర్సారెడ్డి, వి. రామశర్మ, వై. పెద్దయ్య ప్రసంగించారు.

చీరాల ప్రదర్శన

(1వ పేజీతరువాయి)

సమస్య పరిష్కారానికి ప్రజాపక్షం కదిలి పోరాడాలని అన్నారు.

రాజ్యసభలో యస్. యస్. పి. గ్రూపునాయకులు శ్రీ గౌరి మురహరి, అఖిల భారత యస్. యస్. పి. సహాయ కార్యదర్శి శ్రీ వెంకట్రామన్‌లు ప్రసంగిస్తూ చీరాల తాలూకాలో ఐక్యంగా నాగుతున్న రెండు పార్టీల కృషిని అభినందించారు.

సభలో యింకా తాలూకా పార్టీ నాయకులు శ్రీ పెనమల్లి శ్రీరాములు, పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నమ్యూల్ పస్తాన్, శ్రీ వల్లపోలు సాంబయ్య (ఎస్. ఎస్. పి.) లు ప్రసంగించారు.

పేర్లపాలెం, పుల్లరిపాలెం అడ్డబండ్లు ఆక్రమించాలని, ఆక్రమించిన ఇండ్లస్థలాలకు పట్టాలు సాధించటానికి సమాయత్తం గావాలని సభలో వారు విజ్ఞప్తి చేశారు.

జనరల్ బాడీ సమావేశం

బహిరంగసభకు ముందు టౌన్ హాలులో తాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం సాయంత్రం 3 గంటలకు జరిగింది.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జి. యల్లమందారెడ్డి జాతీయ, రాష్ట్రసమితి నిర్ణయాలను, దేశంలోని రాజకీయ పరిస్థితిని వివరించారు.

జైలులోవున్న శ్రీ కొల్లా వెంకయ్య ఆరోగ్యంపట్ల ఆందోళన వెలిబుచ్చుతూ జైలులోవున్న సత్వరైద శిక్షితులందరినీ రాజకీయ ఖైదీలుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని తీర్మానం చేశారు.

గుజరాత్‌లో భూ ఆక్రమణకు కాంగ్రెసు నిర్ణయం

గాంధీనగర్, ఆగస్టు 9

సాగుకు లాయకైన భూములను ఆక్రమించుకునేందుకు శాంతియుతపద్ధతులద్వారా ఆందోళన ప్రారంభించాలని గుజరాత్ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ నిన్న నిర్ణయించింది.

మూడు నెలలోపు భూ సంస్కరణలు అమలుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయితే రాష్ట్రవ్యాపితంగా ఆందోళనలు నిర్వహించాలని అహ్మదాబాద్‌లో సమావేశమయిన అడ్‌హాక్ కమిటీ నిర్ణయించింది.

కొంతమంది సిండికేట్ నాయకుల స్వార్థ ప్రయోజనాల దృష్ట్యా గుజరాత్ భూ సంస్కరణలను అమలు పరచలేదని అడ్‌హాక్ కమిటీ నిర్ణయించింది.

భూ సంస్కరణలు అమలుపరిచి, సాగుకు లాయకైన భూములను పేదలకు పంచేందుకు తగుచర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి అడ్‌హాక్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

భోలాప్రసాద్ అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

పక్షాలు శ్రీ యోగేంద్రశర్మ నాయకత్వం వహించారు.

ముజఫర్‌పూర్ సాదర్ సబ్ డివిజన్‌లో కోటియా ప్రాంతంవద్ద భూ ఆక్రమణ సందర్భంగా భూ ఆక్రమణ వలంటీర్లకూ, భూస్వాములకు ఘర్షణ జరగబోగా పోలీసులు కలగచేసుకుని విచారించారని ఇక్కడకు చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అదే ప్రాంతంలో మరో గ్రామంవద్ద భూఆక్రమణ వలంటీర్లు ఒక క్షేత్రంలో ఎర్రజెండాలు ప్రతిష్ఠించగా, భూస్వాములువచ్చి జెండాలను తొలగించారు. ఈ సందర్భంలో పోలీసులు 144 సెక్షన్ క్రింద ముగ్గురువలంటీర్లను అరెస్టు చేశారు.

ఎస్. ఎస్. పి. నాయకత్వం

పూర్ణియా జిల్లా బిహన్‌పూర్ గ్రామంలోని జాదీర్ నారాయణ్ దండ్ (యం.యల్.సి.)కి చెందిన 18 ఎకరాల భూమిని యస్. యస్.పి కార్యకర్తలు శ్రీ యస్. యం. జోషి నాయకత్వాన ఆక్రమించారు.

భూ ఆక్రమణ సందర్భంగా ఎట్టి ప్రతిఘటనలు జరగలేదని శ్రీ జోషి పి. టి. ఐ. విలేకరితో చెప్పారు.

3 వేల ఎకరాల ఆక్రమణ

గయా జిల్లాలో బుద్ధగయ మహంతుకు చెందిన 3 వేల ఎకరాల భూమిని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన భూ ఆక్రమణ దాదులు ఆక్రమించి ఆ భూమిలో ఎర్రజెండాలను ప్రతిష్ఠించారు. పరవస్తి లాంటి కొన్ని గ్రామాలలో భూస్వాములు తీవ్రంగా ప్రతిఘటించినప్పటికీ, భూ ఆక్రమణ వాలంటీర్లు ధైర్యంగా పురోగమించి భూములను ఆక్రమించారు.

రాంఘర్‌లో

రాంఘర్ కంటోన్మెంట్‌లోని కర్పూరీ భూములను ఆక్రమించడానికి ప్రయత్నించిన సందర్భంలో పోలీసులు 11 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేశారు. కమ్యూనిస్టు కార్యకర్తలు, గిరిజనులు ధైర్యంగా పెట్రోల్ పంపుకు కర్పూరీ భవనంపై ఎర్రజెండాలను ఎగుర వేశారు.

కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టుచేసిన తర్వాత పోలీసులు మిగతా వలంటీర్లపై లాఠీ ఛార్జి జరిపి వారిని తొలగించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

దర్భంగాలో

దర్భంగా జిల్లా పండిత్ క్షేత్రానికి చెందిన 800 ఎకరాలను శ్రీ సూరజ్ నారాయణ్ నాయకత్వాన యస్. యస్. పి. కార్యకర్తలు ఆక్రమించారు.

మాంఘీర్ జిల్లాలో వామపక్ష పార్టీల నాయకులందరూ సెక్షన్ 107 నోటీసులు అందచేశారు.

విజయవాడలో 5 వేలప్రజాప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూలై 9

భూ పోరాట సందర్భంగా నేటి సాయంత్రం పేద ప్రజలు బహిర్మండమైన ప్రదర్శన జరిపారు. ప్రదర్శనలో దాదాపు 5 వేల మంది పాల్గొన్నారు.

60 సంవత్సరాలు నిండిన వృద్ధులు మొదలుకొని 25 ఏండ్లు కూడా నిండని యువకులు, బంటిగిడ్డల నెత్తుకొన్న స్త్రీలు దాదాపుతీరి నడిచారు.

ప్రదర్శకులు ఎర్రజెండాలను చేతబూని 'పేదలకు ఇళ్ళ స్థలాలను పంచాలి, ఆక్రమణలోవున్న ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి, అనే నినాదాలు యిచ్చారు.

ప్రదర్శన సాగిపోతూంటే దాదాపు అరగంటసేపు ట్రాఫిక్ ఆగిపోయింది. రోడ్లకిరు ప్రక్కల జనం నిలబడి జనశక్తితో తిలకించారు.

ప్రదర్శన గవర్నరుపేటలోని పార్టీ ఆఫీసు నుండి బయలుదేరి గోపాలరెడ్డి రోడ్డు మీదుగా, రైల్వే లోయిడ్డి రోడ్డున పాత జిల్లాకోర్టు ప్రవేశించి, సామరంగచౌక్, వేణుగోపాల చౌక్, రైల్వే స్టేషన్ రోడ్డు మీదుగా న్యూఇండియా హోటల్ సెంటర్‌కు చేరింది.

ప్రదర్శనకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు నాయకులు, మున్సిపల్ కార్మికుల వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ మంత్రికి, జిల్లా కలెక్టర్‌కు, సబ్‌కలెక్టర్‌కు పంపించడమైనది.

ఆ మెమోరాండంలో 8½ లక్షల మంది జనాభాలోని పిల్లలకు పట్టణంలో దాదాపు 33 శాతం ప్రజలు మున్సిపల్, రెవిన్యూ, పి. డబ్ల్యు. డి. పోరంబోకు స్థలాల్లో ఇండ్లు నిర్మించుకొని వున్నారని, అల్లాంటివారందరికీ దాదాపు 20 వేలకు పైగా వున్నారని, ఈ పేద ప్రజలకు వారి ఆక్రమణలో వున్న ఇండ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

అంతేగాకుండా పట్టణంలోగల దేవస్థానం భూములను, రెవిన్యూ, పి. డబ్ల్యు. డి, పోరంబోకు స్థలాలను పేద ప్రజలకు నివాస స్థలాలుగా పంచి ఇవ్వాలని, ఇండ్లు నిర్మించుకొనుటకు ప్రభుత్వం ఋణ సదుపాయాలు కలుగజేయాలని కోరారు.

బహిరంగసభ:

ప్రదర్శనానంతరం న్యూ ఇండియా హోటల్ సెంటర్‌లో జరిగిన బహిరంగసభకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తలపాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

శ్రీ తలపాని ఉన్నతంచేయుతూ, పట్టణంలోనూ, పరిసరాల్లోనూ దాదాపు 40 ఎకరాలు ఇండ్ల స్థలాలకు అనుకూలించే దేవస్థానం, రెవిన్యూ, పి.డబ్ల్యు.డి, మున్సిపల్ స్థలాలున్నాయని వీటిని పేద ప్రజలకు పంచి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతని. రేపు 15వ తేదీన పేద ప్రజలు దేవస్థానానికిచెందిన సత్యనారాయణపురం స్టేషన్ పబ్లిసానగల స్థలం ప్రతమంగా ఆక్రమించుకలరని తెలిపారు.

ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ జోస్యభట్ల సత్యన్నారాయణ ప్రసంగించుతూ, భూ పోరాటం కేవలం కొద్దిమందికి చెందిన సమస్యగాదని, ఇది జాతీయ సమస్య అని, సాగుజేసేవారికి భూమి ఇవ్వడంవలన, అధికోత్పత్తి పెరుగుతుందని, తద్వారా విదేశాలనుండి ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోవాల్సిన గడి తప్పుతుందని, విదేశ మారక ద్రవ్యం మిగులుతుందని అన్నారు.

అంతేగాకుండా ఈ ఇంటి భూములు సాగు వలన ప్రభుత్వానికి పన్నుల రూపంగా ఆదాయం లభించుతుందని. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించవచ్చునని, వాణిజ్య పంటలు పుగుదలవలన పట్టణాల్లో పరిశ్రమలు స్థాపించే అవకాశాలు ఏర్పడి, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఆ తరువాత జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ దాసరినారాయణరావు ప్రసంగించుతూ, దేశానికిప్రస్తుతం సంవత్సరానికి ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చు కావాల్సివుంది. ప్రభుత్వం తీసిన వడ్డీ పెట్టి శేషం కుటుంబ నియంత్రణకై కోట్లరూపాయలు ఖర్చుపెడు తున్నదని. సంవత్సరాన్నులపై సంవత్సర నియంత్రణఅమలు పరచినప్పుడే నిజమైన సోషలిజాన్ని అమలు పరచడం అవుతుందగాని, శేషం కట్టుల వలనగాదని అన్నారు.

భూమిలేని పేదరైతుకు, వ్యవసాయ కూలికి భూమి లభించే చేయడం, తలదాచుకొనడానికి నీడలేని ప్రజలకు నివాసం కొనడానికి నీడలేని ప్రజలకు నివాసం ఏర్పాటు చేయడం, తలదాచుక

మహారాష్ట్రలో గోవా విలీనానికి విముఖత

గోవా స్వాతంత్ర్య యోధుడు డా॥ టిలో మాస్కరెన్హాస్ ప్రకటన

బొంబాయి ఆగస్టు 8

గోవాను మహారాష్ట్రలో విలీన పర్చటంపట్ల తాను సుముఖుణ్ణి కానని గోవాస్వాతంత్ర్యయోధుడు డాక్టర్ టిలో మాస్కరెన్హాస్ నేడిక్కడ ప్రకటించాడు.

ఆయన భారత్‌కు వచ్చి వారంరోజులైంది. గోవా భవిష్యత్తుకు సంబంధించి ఆయన చేసిన మొదటి బహిరంగ ప్రకటన ఇదే. బొంబాయి జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యాన జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా చెప్పాడు. గోవా సంస్కృతి ప్రతిపత్తులను ప్రత్యేకంగా వుండడం జరుగుతుందని కీ॥శే॥ జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారని గోవా ప్రజలంతా ఆ ప్రకటనను ఎంతో హర్షించారని మాస్కరెన్హాస్ తెలిపాడు.

ఒక ప్రశ్నకు సమాధానం చెపుతూ తాను ఇప్పుడుగాని, ఆ తరువాతగాని రాజకీయాలలో ప్రవేశించే ఆలోచన ఏదీ లేదని స్పష్టం చేశాడు.

గోవాకు వెళ్ళి విశ్రాంతి తీసుకోవాలన్నది తమ అభిలాషని ఆయన తెలిపాడు. శ్రీమతి మాస్కరెన్హాస్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

పోర్చుగీసు భాషలో తాను జైల్లో ఉండగా ప్రారంభించిన గ్రంథాన్ని ముగించాలని చూస్తున్నట్లు ఆయన తెలిపాడు. అవసరమైతే ఆ తర్వాత ఇంగ్లీషులోకి తర్జుమా చేయవచ్చునన్నాడు.

పోర్చుగీస్ అధ్యక్షుడు కాటెనో గురించి ప్రశ్నించగా ఆయన 'లిబరల్', 'కన్సర్వేటివ్' రెండూకూడానని మాస్కరెన్హాస్ సమాధానం చెప్పాడు.

"సాలజారిచ్ అనుకూలురైన సలహాదార్ల చేతుల్లో ఆయన బందీ" అని మాస్కరెన్హాస్ వ్యాఖ్యానించాడు.

అనంతరం రెన్హాస్ దంపతులు ముఖ్యమంత్రి అధికార నివాసస్థానం 'వర్షా'కు వెళ్ళారు. ముఖ్యమంత్రి శ్రీ నాయక్ దంపతులతో అరగంటసేపు ముచ్చటించారు.

దెబ్బతిన్నరోడ్లనుగాక బాగున్నరోడ్లను రిపేరు చేస్తున్న అధికార్లు

భీమవరం తాలూకాలో

భీమవరం ఆగస్టు 10

భీమవరం తాలూకా గరగపర్రు, యండగండి గ్రామాల నరిహద్దులలోగల ఆర్. అండ్ బి. రోడ్లు బాగా యున్నవాటిని వగలగొట్టి పెకండు కోటింగు వేయుచున్నారు. ఆర్. అండ్ బి వారు బాగులేని చోట బాగు చేయక బాగాయున్నచోటనే రోడ్లు వగలగొట్టడం ప్రజలకు ఆశ్చర్యకరంగా వుంది.

భీమవరంనుండి జువ్వలపాలెం వెళ్ళే రోడ్డు, 14 మైళ్ళు పొడవునా పాడైపోయింది. దానిని బాగుచేయడానికి ఏ విధమైన చర్యలూ తీసుకున్నట్లు కన్పించడంలేదు. రోడ్లు పాడైపోయినవి బాగుచేసి ప్రజలకు రహదారి సౌకర్యం ఏర్పాటుచేసేలా ఉన్నతాధికారులు కృషిచేయాలి.

గరగపర్రు, యండగండి గ్రామాల్లో బాగు చేస్తున్న రోడ్లలో 40 యూనిట్లు మెటల్ వెయ్యాలని వుంటే సగం మాత్రమే వాడుచున్నారని తెలుస్తున్నది. కనుక డిప్యూటీ మెంబర్ అధికారులు సక్రమంగా రోడ్డు మీద వెయ్యవలసినంత కంకరవేయించి ప్రభుత్వ ధనం దుర్వినియోగంకాకుండా చూడాలి.

ఒంగోలు జిల్లా గ్రామ పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగుల సమావేశం

ఒంగోలు, ఆగస్టు 10

ఒంగోలు జిల్లా గ్రామ పంచాయతీ మినిస్టీరియల్ ఉద్యోగులు ఒంగోలు అయ్యన్నపేట నత్రంలో సమావేశమైనారు. జిల్లా యూనిట్ కార్యదర్శి శ్రీ జె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో జిల్లా సంఘం నిర్మాణం చేశారు. జిల్లాలోని అన్నిప్రాంతాల నుండి ప్రతినిధులు హాజరైనారు.

శ్రీ వి. జాన్యా అధ్యక్షులుగా, శ్రీ షేక్ మెహబూబ్ అలీ ఉపాధ్యక్షులుగా శ్రీ పి. యస్. నరసింహారావు కార్యదర్శిగా, శ్రీ వై. వి. నరసింహులు సంయుక్తకార్యదర్శిగా, శ్రీ డి. వి. రమణయ్య కోశాధికారిగా ఎన్నికైనారు.

మున్సిపల్ టీచర్లకు నెల మొదటిరోజుననే జీతాలు చెల్లింపు

ఏలూరులో

ఏలూరు, ఆగస్టు 1

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లింపులో జరుగుతున్న జాప్యంపై ఏలూరు మున్సిపల్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ రామమూర్తి చొరవ తీసుకొని నెల మొదటిరోజుననే ఉపాధ్యాయులకు కూడా జీతాలు చెల్లించాలని నిర్ణయించి రెండు నెలలుగా జీతాలు చెల్లిస్తున్నారు.

లోగడ ఉపాధ్యాయుల జీతాల విషయంలో విడిష్టమైన లేదీ లేక అనేక బాధలు పడ్డారు. జీతాల జాప్యాన్నిగూరి గత వత్తిడి కూడా న్యాయంగా చూచి అప్పటి ఉపాధ్యాయులతో మాట్లాడి జాప్యాలతో జరుగుతున్న అన్యాయం గమనించి ఇక ముందు సకాలంలో జీతాలు చెల్లించే ఏర్పాట్లు చేయాలని హామీ ఇచ్చారు.

కండెక్టర్లకు ఏ శెలవులు లేవా?

ముప్పిసార్లేళ్లో, పంచాయతీలలో పని చేయుచేస్తున్న కండెక్టర్లకు ఏ విధమైన సెలవుల సౌకర్యం కల్పించక పోవటంవల్ల అనేక ఇబ్బందులు పడ్డ జీత నష్టంపై సెలవులు తీసుకోవలసి వస్తున్నది. ఇటీవల కాలం వరకు ఉపాధ్యాయులతోపాటు క్యాజువల్ సెలవులు, స్పెషల్ క్యాజువల్ సెలవులు, కొన్ను సెలవులూ మంజూరు చేస్తూ. ఆడిట్ అభ్యంతరాలంటూ కంటింజెంట్ సిబ్బందికి ఏ సెలవులు వర్తించవని పబ్లిక్ మేనేజ్‌మెంట్లు సెలవు దరఖాస్తులు తిరస్కరిస్తున్నారు.

ఇటీవల ప్రభుత్వం ఎస్. జి. ఓలకు ప్రకటించిన వేతనాలు జి. వో. లో కంటింజెంట్ పదం తొలగించి అ క్యాటగిరీలో అందరికి 4వ తరగతి సిబ్బంది ప్రతిపత్తిక్రిందించినకారణంగా నైనా 20; 30 సంవత్సరాలనుండిపాత్రకాలల అభివృద్ధికి తోడ్పడుతున్న కండెక్టర్లకు ఉపాధ్యాయులతోపాటు సెలవులు కల్గించాల్సిందిగా ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ జి. మిషక్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

రాజమండ్రి వార్తలు

చిలకమర్తి జయంతి ఉత్సవ కమిటీ

రాజమండ్రి, ఆగస్టు 10

ప్రఖ్యాతకవి, నాటక రచయిత శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం 103 వ జయంత్యుత్సవం రాజమండ్రిలో సెప్టెంబరు 28 న జరిపేందుకు బుటీపల కౌన్సిల్‌హాలులో కలెక్టర్ శ్రీ మాలకొండయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ ఏర్పడింది.

అధ్యక్షులుగా మున్సిపల్ చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు, కార్యదర్శిగా శ్రీ కొండపల్లి భాస్కరరావు, సభ్యులుగా శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, మద్దూరి కనకమహాలక్ష్మయ్య, డా॥ ఎ. వి. నాగేశ్వరరావు, వి. వి. ఆర్. మోహనరావు, ఆర్. వి. పెండ్యాలలతో కమిటీ ఏర్పాటుచేయబడింది.

శ్రీ లక్ష్మీనరసింహం వ్రాసిన గ్రంథాలను పునర్ముద్రణం చేయుటకు తీర్మానించారు.

తిలక్ 50 వ వర్ధంతి సభ

లోకమాన్య బాలగంగాధర తిలక్ 50 వ వర్ధంతి సభ ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యాన బుటీపల శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీయుతులు మాదిగంటి సత్యనారాయణ, జి. బుచ్చిబాబు కారమూరి వర్వేశలింగం, ఆర్. వి. పెండ్యాల తదితరులు ప్రసంగించారు.

సువర్ణ వర్తకసంఘ నూతన కార్యవర్గం

రాజమండ్రి సువర్ణ వర్తక సంఘ సమావేశం శ్రీ సంపత్ కుమార్‌జంగ్ అధ్యక్షతన బుటీపలం జరిగిన సందర్భంగా 1970 - 71 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులుగా శ్రీ మామిడి వెంకట్రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ ముద్రగడ సూర్యారావు, కార్యదర్శిగా శ్రీ కొమ్మాదాసు నరాజు, సహాయ కార్యదర్శిగా శ్రీ వజ్రపు వెంకటరంగం, మరికొందరు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

సువర్ణ వర్తక సత్రం

సువర్ణ వర్తక సత్రం అధ్యక్షులుగా శ్రీ ముత్తీశర రాంకుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీ వజ్రపు పోతరాజు, కార్యదర్శిగా శ్రీ వాలెన సూర్యగోపాలం, సహాయ కార్యదర్శిగా శ్రీ కనకరెడ్డి గాంధీ ఎన్నికయ్యారు.

ప్రకాశం పంతులు జయంత్యుత్సవం

రాజమండ్రిలో ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు 98 వ జయంత్యుత్సవం ఈనెల 28 న జరుపుటకు ఆంధ్రకేసరి యువజన సమితి నిర్ణయించింది.

ఈ సందర్భంగా ప్రకాశం జీవితంపై పరిశోధన జరిపి డాక్టరేట్ డిగ్రీ పొందిన శ్రీ రుద్రయ్య చౌదరిని సన్మానించుటకు నిర్ణయించారు.

లేడీస్ క్లబ్ నూతన కార్యవర్గం

రాజమండ్రి, ఆగస్టు 10

స్థానిక లేడీస్ క్లబ్బు జనరల్‌బాడీ సమావేశంలో నూతన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీమతి జయలక్ష్మి గోపీనాథ్, ఉపాధ్యక్షులుగా శ్రీమతి ఎస్. వల్లీ కణ్ణుల రావు, శ్రీమతి సత్యవతిరాజు, కార్యదర్శిగా శ్రీమతి చిత్రపు భానుమతి గుమరాజారావు, జాయింటు సెక్రటరీగా శ్రీమతి యస్. పుణ్యవతి భానుమతి, కోశాధికారిగా శ్రీమతి ఉమాబాలగా తంలో వేణుసంహారాన్ని మించే వీరరస ప్రధానమైన ఐ. యస్. టి. యు. సి. వారి దొడ్డి దారిన ప్రవేశపెట్టే. నిర్బంధ ఆర్డినెన్సు విధానాన్ని అనుసరిస్తూవచ్చింది. దీనికివ్యతిరేకంగా, ఎ. ఐ. టి. యు. సి., తదితర కార్మిక సంస్థలు సమిష్టిగా బేరమాడే సూత్రాలు, సమ్మె హక్కు ఏ యూనియన్‌లోనైనా కార్మికులు స్వేచ్ఛగా చేరేందుకు హక్కు కార్మిక విధానంలో ప్రధాన అంశంగా వుండాలని డిమాండుచేస్తున్నాయి.

నేటి పరిస్థితుల్లో ప్రభుత్వం అనుసరించే విధానం- ప్రత్యేకించి లెంసెడ్‌పూర్ ఉక్కు కర్మాగారం, కలకత్తా, కొచ్చిన్ రేవు కార్మికుల విషయంలో ప్రయోజనకారి కాదని రుజువు అయింది.

వివిధ సమస్యల పరిష్కారానికి వాడుగు కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థలలోను, మూడు ట్రేడ్ యూనియన్‌ల ప్రతినిధులను మాత్రమే ప్రభుత్వం ఆదరణలో ఆహ్వానిస్తోంది.

కాని కాంగ్రెసులో ఏర్పడిన విభేదాల కారణంగా, ఐ. యన్. టి. యు. సి. విచ్ఛిన్నాన్ని యెదుర్కొంటున్నా, ఐ. యన్. టి. యు. సి. విదొడ్డిదారిని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం కృషిచేస్తూనే వుంది. ఇండియన్ నేషనల్ డిఫెన్స్ వర్కర్స్ ఫెడరేషన్‌లో కొంతభాగం కాంగ్రెసుకు, కొంతభాగం సిండికేటుకు అనుకూలంగా వున్నందు రెండు పెల్లు అఫీసు బేరర్లతో పని చేస్తోంది. అదే విధంగా బొంబాయికి చెందిన ఆర్. ఎం. ఎం. యస్. కూడా పని చేస్తూంది. జాతీయ లేబరు కమిషన్ సహాయంతో ఐక్యతకు ప్రయత్నం చేస్తున్నప్పటికీ యీ ప్రయత్నాలు విఫలంకాక తప్పవు.

వి. జి. ఆర్. బట్టాన్ని దేశవ్యాపితంగా అమలు జరిపించాలని పెట్టుకుని వున్న లక్ష్యం గతంలో ఎదురైనవిఫలమైనా, జాతీయలేబరు కమిషన్ విచారణలో ఆ బట్టాన్ని తిరిగిముందుకుతీసుకువస్తూనేవున్నారు.

ఇటీవల మహారాష్ట్ర, ఆంధ్రప్రభుత్వాలు కొత్త పారిశ్రామిక సంబంధాల బిల్లులను తెచ్చినప్పుడు పై ప్రమాదాన్ని గురించి ఎ. ఐ. టి. యు. సి. కార్మికవర్గాన్ని హెచ్చరించింది. వాటిని ఆమోదానర్హతలేనివిగా రూపొందించే దృష్టితో పై చట్టాలను అలా వుంచారు.

పెట్టుబడిదారీవర్గం, కాంగ్రెసు ప్రభుత్వం చేసే కుట్రలను ఓడించేందుకు కార్మికవర్గం తన శక్తినంతను కూడదీసుకునినిద్ధంకావాల్సి వుంది.

పాట్నా యూనివర్శిటీ విద్యార్థుల సమ్మె వాయిదా

పాట్నా, ఆగస్టు 8

రేవటినుంచి ప్రారంభం కావలసినపాట్నా యూనివర్శిటీ విద్యార్థుల నిరవధిక సమ్మెను వాయిదా వేశారు.

పరీక్షల దృష్ట్యా సమ్మె వాయిదా వేయడం జరిగిందని విద్యార్థి యూనియన్ సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ అరుణ్ కుమార్ చౌధరి నేడిచ్చట ప్రకటించాడు.

యూనివర్శిటీ ప్రాంగణంలో పోలీసులు ప్రవేశించరాదని తాను చేసిన డిమాండ్లను, ఇంకా తదితర డిమాండ్లను యూనివర్శిటీ సిండికేట్ ఆమోదించిందని కూడా ఆ విద్యార్థి నాయకుడు యు. ఎస్. ఐ. ఎలెక్షన్‌తో చెప్పాడు.

భూ ఆక్రమణలకు సంసిద్ధీభావం

రాజమండ్రి ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ తీర్మానం

రాజమండ్రి, ఆగస్టు 9

పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశం నేటి ఉదయం ఇందు కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ అంబళ్ళ సూర్యారావు అధ్యక్షతను జరిగింది.

శ్రీ వాకా తాతారావు స్వాగతం చెప్పారు. కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎ.వి. రమణయ్య అక్టోబరు నెలలో జరిగే అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ స్వర్ణోత్సవ వివరాలు, ఆగస్టు 10 వ తేదీ భూ పోరాట ప్రదర్శన గురించి చెప్పి, స్వర్ణోత్సవాలకు శ్రీ దాంగే, శ్రీ మిరాజ్‌కర్‌లను ఆహ్వానించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశానికి అల్లు, అల్యూమినియం రిక్షా, సిగర్, ప్రెస్, ఫిట్టు, కూనిబుల్, బ్రూస్, కార్పెంటర్ అండ్ వర్కర్స్ మొదలైన సంఘాల నుండి ప్రతినిధులు హాజరైనారు.

స్వర్ణోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యాన రాజమండ్రిలో సెమినార్ ప్రారంభించబడుతుందని కూడా తెలియచేశారు.

అనంతరం ఆగస్టు 30 వ తేదీన పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు మహాసభలు జరపాలని ఎ. ఐ. టి. యు. సి. స్వర్ణోత్సవాలకు ప్రతి కార్మికుడు ఒక రూపాయి విరాళం ఇవ్వాలని, ఆగస్టు 10 వ తేదీన భూ పోరాట ప్రదర్శనను కార్మికసంఘాలన్నీ జయప్రదం చేయాలని తీర్మానించారు.

శృంగవృక్షంలో నక్సలైట్ పేరుతో అక్రమ అరెస్టు

భీమవరం, ఆగస్టు 10

నక్సలైటు పేరుతో భీమవరం తాలూకా శృంగవృక్షం గ్రామంలో రైస్ మిల్లులో పని చేస్తున్న శ్రీ పోతురాజు అనే వ్యక్తిని ఆగస్టు 1 వ తేదీన పోలీసులు అరెస్టుచేసి ఏలూరు తీసుకొని వెళ్ళినారు. నక్సలైట్లు కానివార్నిగూడా అరెస్టుచేసి తీసుకొనిపోతున్నారు.

పోలీసుల దర్యాప్తుకు ప్రజలు భయభ్రాంతులగుతున్నారు.

ఇద్దరి అరెస్టు

రఘునాథపాలెంలో

హుజూర్‌నగర్, ఆగస్టు 8

నల్గొండజిల్లా హుజూర్‌నగర్ తాలూకా రఘునాథపాలెం నక్సలైట్లు అనే అనుమానంతో శ్రీయుతులు చింతచెట్టు పుల్లారావు, పొండుగుల సైదులు (70 సంవత్సరాలు)అనే ఇద్దరు అమాయకులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలో నక్సలైట్లు అనే వాడు గాని, అలాంటి చర్యలుగాని ఇప్పటి వరకు లేవనే విషయం అందరికీ తెలిసిన విషయమే. అయినా ఆ పేరుతో ఈ అరెస్టులు జరగడం ముఖ్యంగా కాంగ్రెసుకు ఎదురులేని కేంద్రమైన రఘునాథపాలెంలో జరగడం చాలా ఆశ్చర్యంగా వుంది.

'నో అర్క్స్' చిత్రానికి యోగ్యతా పత్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ప్రముఖ భారతీయ వ్యంగ్య చిత్రకారుడు అబ్రహాం (అబూ) నిర్మించిన "నో అర్క్స్" చలన చిత్రానికి లండన్ చలన చిత్ర ఉత్సవంలో 1969 సంవత్సరానికి యోగ్యతా పత్రం లభించింది.

ప్రస్తుత రాజకీయ వ్యవస్థపై విమర్శనాత్మకమైన ఈ కార్టూన్ చిత్రం 7 నిముషాలు మాత్రమే ప్రదర్శించబడుతుంది.

ఇటీవలి బెర్లిన్ చలనచిత్రోత్సవానికి కూడా ఈ చిత్రం ఎన్నిక చేయబడింది. ఆ చిత్రాన్ని భారత్‌లో ప్రదర్శించేందుకు ఒక కాపీ త్వరలో ఇక్కడికి తెప్పించనున్నారు.

కేంద్ర ఆర్థిక సమన్వయ కమిటీ పని విధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

నూతనంగా ఏర్పరచబడిన కేంద్రమంత్రివర్గ ఆర్థిక సమన్వయ కమిటీ, అంతకు ముందు రూపొందించబడిన కాబినెట్ కంటే ఆర్థిక తదితర రంగాలపై విస్తృతమయిన పరిధిలో జరగవలదని తెలుస్తోంది.

ప్రస్తుతమున్న లైసెన్సింగు కమిటీ తన అధికారాలతోనే కొనసాగుతుంది. అయితే మంత్రివర్గ ఆర్థిక సమన్వయ కమిటీ కొన్ని తరగతుల దరఖాస్తులను తుదిపరిగా పరిశీలిస్తుంది.

ఇంకా పారిశ్రామిక ఉత్పత్తి, అభివృద్ధి, కార్యక్రమం, విదేశీ సాంకేతిక సహకారం విదేశీ పెట్టుబడులు, పారిశ్రామిక ముడిసరుకు దిగుమతి, ఉత్పత్తులపై ధరల కంట్రోలు, ఎగుమతి, పెద్ద పరిశ్రమలు ఏర్పరచవలసిన ప్రాంతాలు తదితర అనేక సమస్యలను పరిశీలిస్తుంది.

ఈ కమిటీలో ప్రధాని శ్రీమతి గాంధీ, శ్రీ ఫఖ్రుద్దీన్ అలీఅహ్మద్, శ్రీ జగజీవన్ రామ్ [illegible] శ్రీ కరణ్, శ్రీ దినేష్ సింగ్, శ్రీ ఎల్. ఎన్. మిశ్రాలు [illegible]

కార్మిక స్థాయీ సంఘం కార్మికవర్గ వ్యతిరేకత

(4 వ పేజీ తరువాయి)

పాల్గొన్న వారితో జరిపిన చర్చలు, వ్రాతపూర్వకంగా వచ్చిన వార్తలు ఆధారంగా పరిస్థితి క్రింది విధంగా వున్నట్లు తెలుస్తోంది.

ప్రణాళిక సంఘ సభ్యుడు శ్రీ ఆర్. వెంకటరామన్ ఐ. ఆర్. సి. పై ప్రతిపాదించిన సవరణను ఎక్కువగా ఆమోదించినట్లు తెలియచేసుకుపడింది.

రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం, కార్మికశాఖ నిరంకుశోద్యోగివర్గం, పారిశ్రామిక సంబంధాల యంత్రాంగ నిర్వహణకు సంబంధించి తమకు గల అధికారాలను కొన్నిటినికూడా విడిచిపెట్టేందుకు విరాకరిస్తూండగా, యాజమాన్యం, ఐ. యన్. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్. ప్రతినిధులు కొనసాగించిన బలమైన పోరాటం ఫలితంగా, ప్రతిపక్ష యూనియన్లను, పారిశ్రామికవివాదాలను అడ్జుడికేషన్‌కువంపించే అంశాలను రద్దుపరిస్తూ, నర్సింగ్ సిబ్బందికు జారీచేసే అధికారంతో ఐ. ఆర్. సి. ని నెలకొల్పారు.

పారిశ్రామిక వివాదాలవట్టం కింద కన్సిలియేషన్ జరిపే విషయంలో ఎన్నుకోవలసిన అధికారాలను ప్రభుత్వం అప్పగించుకుంది.

ప్రతిపక్ష యూనియన్‌గా గుర్తింపుపై పెట్టే సవరణపై ఐ. ఆర్. సి. న్యాయనిర్ణయాన్ని అనుసరించాలని తీర్పు ఇవ్వాలి.

వివాదాల్ని అడ్జుడికేషన్‌కు పంపించే హక్కు గుర్తింపుండే ట్రేడ్‌యూనియన్‌కు, యజమానులకు, ప్రభుత్వానికి వుంటుంది.

రెండుసంఘాలు వెనక్కి

అత్యవసర, అత్యవసరంకాని ఉద్యోగాల మధ్య తేడా అలాగే వుంటుంది అత్యవసర ఉద్యోగం విషయంలో సంప్రతింపులు, కన్సిలియేషన్ విషయంలో తర్వాత, వివాదాస్పద విషయాన్నంటే, ఐ. ఆర్. సి. అడ్జుడికేషన్‌కు సమర్పించేందుకు ఉభయ పార్టీలకు హక్కు వుంటుంది.

కార్మికశాఖ నిరంకుశోద్యోగవర్గంనుండి వేరుగాను, రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా తోడ్పాటు చేసుకోవడంగాను, పారిశ్రామిక సంబంధాల సంస్థ ఐ. ఆర్. సి. ని మంచి ఉద్దేశంతో నెలకొల్పినప్పటికీ, దానిహక్కులు కోల్పోవడంవల్ల ఆ ఉద్దేశం విఫలమయింది.

పారిశ్రామిక వివాదాలను పరిష్కరించే హక్కు ప్రాతినిధ్య యూనియన్‌కు మాత్రమే (మరే యూనియన్‌కు లేదు), యజమానులకు, ప్రభుత్వానికి యివ్వబడింది. ఈ పరిమితుల లోపల ఐ. ఆర్. సి. ని పని చేయవలసి రావడం ఎంతో కష్టం.

ఎరక్షణద్వారా యూనియన్లు గుర్తింపు, దుష్ట కార్మిక వివాదాలతో కూడిన జాతీయత, అధికసంఖ్యలో పెరిగిపోతే యూనియన్లను, వాటిని పటిష్టవంతం చేసుకునే పద్ధతులను పరిష్కరించదు. బొంబాయి ఎం. ఎం. యస్.ను, మధ్య ప్రదేశ్‌లోని ఖాండ్వా మాదిరి సంస్థను ముందుకు ఉదహరణగా పేర్కొనవచ్చును.

కార్మిక స్థాయీ సంఘ విధ్యుక్తాలు మాత్రమేగాక, పై నిర్ణయాలు ప్రాతినిధికమైన, అనేక నిబంధనలకు భంగకరమైనవి అవుతుంది.

కాంగ్రెసు ప్రభుత్వం గత 23 సంవత్సరాలుగా, ఐటిసి యజమానులపైన, కార్మికులపైన ఐ. యన్. టి. యు. సి. రెడ్డి "ఇందిరాయి, పోరాడండి, అదిగో బంజర్లను భూమిలేని వారికి పంచి పట్టా లివ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది; ఆ భూములను పొందదలచినవారు దరఖాస్తులు వ్రాసి తమకు ఇస్తే మంజూరు చేయించుకుందాము; ఆ దరఖాస్తు పారాలు కాంగ్రెసు ఆఫీసుద్వారా పొందాలని" ఒక కరపత్రం ప్రకటించారు. ఆ కరపత్రానికి మోసపోయిన కొందరు అమాయక పేద ప్రజలు కాంగ్రెసు ఆఫీసు (జి. యస్. రెడ్డిగారి ఇంటికి వెళ్ళి దరఖాస్తుఫీజు రు. 2/-లు చెల్లించి వాయిదాచేస్తే అప్పు పారాలపై సంతకాలుచేసి వస్తున్నారు.

కాంగ్రెసు నాయకులు లేవనెత్తిన ఈ దరఖాస్తులు ఉద్యమం ప్రజల భూ పోరాట దీక్షను సడలించజేసి పెడ మార్గాలు పట్టించుటకు వేసిన మోసపు టాకం ఎత్తుగడ మాత్రమే.

ఈ తాలూకాలోని అన్నిరకాల ప్రభుత్వ భూములనుకూడా సాగర్ ప్రాజెక్టు కమాండింగ్ ఏరియా కింద చేర్చి ఎట్టాలివ్వకూడదని ప్రభుత్వం ఏనాడో నిషేధించి వుంచింది. ఆ ఉత్తరువులు ఈనాటికీ రద్దు కాలేదు. అయినా యం. పి. గారు పట్టాలిప్పిస్తానని కరపత్రం వేసి దరఖాస్తులు సేకరించడంలోని రహస్యమేమిటో గమనార్హం.

ఈ తాలూకాలోని సుమారు 15 లేక 20 వేల ఎకరాల బంజరూ, పోరంబోకు భూములను గత 20 సంవత్సరాలుగా సాగుచేస్తున్న, వీటిని తమకు పట్టాలివ్వాలని యెదురుచూస్తూ అందోళనపడ్తూ యున్నారు. పెద్దలున్నూ ప్రభుత్వం పట్టాలివ్వ నిరాకరించడమేగాక ప్రతి సంవత్సరం విపరీతమయిన పన్నులు విధిస్తుండే వల్లెత్తు మాట మాట్లాడని కాంగ్రెసు నాయకులు ఆ భూములను ఆక్రమించుకుంటామని పట్టాలిప్పిస్తామని చెప్పుకు హల్చాల్చేస్తూవుంది

నిరుపయోగంగావున్న 40 వేల ఎకరాల ఫారెస్టు బంజరు

—హుజూర్‌నగర్ తాలూకాలో

చేసి భూములేని పేద ప్రజలకు పంచకుండా చేస్తే సుమారు ఆరేడు వేల పేద కుటుంబాలకు శాశ్వతమైన జీవనాధారంవనకూడుతుంది.

ఈ నాడు పైసా ఆదాయంలేని ఆ భూములపై సుమారు 2 లక్షల వరకు సాంవత్సరిక రెవెన్యూ ఆదాయం ప్రభుత్వానికి లభిస్తుంది. ఈ భూములు సాగులోకివస్తే ప్రజలకు, ప్రభుత్వానికి ఎంతో ఉపయోగకరం. లారీ డాయకమైవున్నూ వాటిని ఫారెస్టునుండి తొలగించుటకు ప్రభుత్వం నిరాకరిస్తూ వుంటంచే దాని భూస్వామ్యపు స్వరూపమూర్తత్వం తప్ప మరొకటికాదు.

ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలి

ఈ భూములను డిఫారెస్టు చేసి పేదలకు పంచి పట్టాలివ్వాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ వ్యవసాయ కార్మిక సంఘాలు గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వానికి నొక్కి చెప్పుతూ అందోళన చేస్తూవున్నవి. ఆ ప్రకారాంచను, అందోళనను ప్రభుత్వం పెడ చెవిని పెడుతూ వస్తూంది.

ఈ నాడు సమావార కాలమంత్రిగా వున్న శ్రీఅక్కిరాజు రామపాపయ్యదేవాపురోగడ కొన్ని వందల్మంది అసెంబ్లీలో మాట్లాడుతూ "హుజూర్‌నగర్ తాలూకాలోని పారెస్టు నిరుపయోగమైనదని. మొత్తంగా డిఫారెస్టుచేసి అందులోని సాగులయ్యే భూములను పేదలకు పంచాలి" అని చెప్పారు.

అయినా ప్రభుత్వం యీనాటికీ ఆ తర్జ తీసుకొనలేదు. పైగా మల్లారెడ్డి గూడెం మొదలగు కొన్ని గ్రామాలలో పేదప్రజలు ఆ భూములను ఆక్రమించి దున్ని సంతృప్తిపడుతూవుంటే, ఆ పేదల వంటపైన్ల సేపించడం, శేసుదు మొదలగు నిర్బంధాలకు గురిచేయడం లాంటి అమానుష దర్యలను పూనుకున్నది.

ఆ భూములను ప్రజలు ఇంకా అలాగే వుంచదలచలేదు. ఆ భూములన్నింటిని ఆయా గ్రామాల ప్రజలు ఆక్రమించి దున్ని సంతృప్తిపడుతూ వున్నారు. వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలకు పూనుకున్నా వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొనుటకు దృఢదీక్షతో వున్నారు. ఈ ప్రకారదీక్షకు అండగా తాలూకా కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాలు నిండి నాయకత్వం వహిస్తూ వున్నవి.

కాంగ్రెసు నాయకుల మోసపు ఎత్తుగడ

సాగులయ్యకైన అడవి బంజర్లను ప్రభుత్వం స్వతహాగా నందదనేసత్యాన్ని అనుభవం ద్వారా తెలుసుకున్న పేద ప్రజానీకం ఆ భూములను తాము స్వయంగా ఆక్రమించుకొనుటకు సమాయత్తమవుతున్న ప్రజల ఆలోచనా విధానాలను పెడదారి పట్టించుటకు దరఖాస్తుల పేరుతో మోసగించ యత్నిస్తున్నారు కాంగ్రెసు నాయకులు.

ఈ నిమోసకవర్గ పార్లమెంటు సభ్యుడు నాటకం మరొకటి లేదని అన్నారు.

శ్రీ బుర్రా నీలకంఠయ్య, శ్రీ నువర్ల విశ్వనాథం, శ్రీ చింతలూరి జానకి రామయ్య, శ్రీ సుబ్బరాయ కవితను గురించి ప్రసంగించారు.

రేడియో

బుధవారం ఆగస్టు 12
శక 1892 ★ శ్రావణ - 21

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6.00 వందేమాతరం, తులోదయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని-ముకుందమాల, కన్నడ భక్తిగీతాలు; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలంపనులు; 7.00 తె. వా: 7.15 హై. వలే; 7.45 హిందీ పాఠము; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 యువభారతి 9.00 హై. వలే; 9.30 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు; 12.05 చిత్రతరంగిణి; 12.30 కార్మికులకార్యక్రమం; 1.00 మహిళాసమాజం స్త్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 పనిడీసంబంధు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 మొక్కపాటి కృష్ణమూర్తి వీణ; 2.30 సమాప్తి.

సాయంత్రం: 5.30 శ్రీ ఉమామహేశ్వరరావు; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 రామదాస్ కీర్తనలు; 6.25 వ్యవసాయ జానపదులకు వార్తాప్రసారం; 6.30 జానపద గేయాలు; 6.45 పెద్దగుబాట; 7.00 తె. వా: 7.15 పండపీసులు; 7.45 యువభారతి; 8.15 రేడియో వార్తాహారిని; 8.30 చిత్రతరంగిణి; 8.45 హిం. వా: 9.00 అం. వా:

విశాలాంధ్ర

1970 ఆగస్టు 11 మంగళవారం

కాలేజీలలో సీట్ల కొరత

కళాశాలల్లో పి. యు. సి; ఇంటర్మీడియట్ సీట్లు పెంచాలని ఈ నెల 6 వ తేదీ నుండి గుంటూరు కాలేజీల్లో విద్యార్థులందరూ సమ్మె చేస్తున్నారు.

గుంటూరు కళాశాలలకు మూడు వేలకు పైగా దరఖాస్తులు వస్తే పి. యు. సి. ప్రవేశం 320 మందికి మాత్రం దొరికింది. విజయవాడలో దరఖాస్తులు 3 వేలకు మించి వుంటే ప్రవేశం 320 కి మాత్రమే లభ్యమయింది.

డొనేషన్ చెల్లించనిదే దరఖాస్తు ముఖం చూడని కాలేజీలున్నాయి.

స్వాతంత్ర్యం వచ్చి ఇరవై మూడేళ్ళు గడిచింది. మూడు నాలుగు రోజుల్లో 24 వ పండగ జరపబోతున్నాం. ఈ రోజుకూ చదువుకుందామని ఆసక్తివున్న విద్యార్థికి విద్యాలయాల్లో సీటు దొరికే భాగ్యం కరువయిందంటే సిగ్గుపడాలి పాలిస్తున్న పెద్దలు.

అందునా ఈ కొరత పెద్ద సాంకేతిక విద్యాసంస్థల్లోగాదు. పి. యు. సి; ఇంటర్మీడియేట్ కోర్సులకుసుమా!

బోధించే ఉపాధ్యాయులేమైనా తక్కువా అంటే అదీగాదు. ఉద్యోగాలు లేక- ఉన్న ఉద్యోగాలకు భద్రత లేక- అధ్యాపకుల మొర. చదువుకుందామంటే సీట్లు లేక విద్యార్థుల మొర. ఈ మొర చెవికెక్కక నేగదా దేశంలో విద్యాలయాల్లో వచ్చే అల్లకల్లోలం.

విద్యా పద్ధుకు అదనపు కేటాయింపులు చేయవచ్చు, నిరుపయోగంగా పడివున్న నిధులను సమీకరించవచ్చు. అవసరమైన చోట్ల కొత్త కాలేజీలను ప్రారంభించవచ్చు, వసతులున్న హైస్కూళ్ళను జూనియర్ కాలేజీలుగా మార్చవచ్చు. ఉన్న కాలేజీలలో సెక్షన్లు పెంచవచ్చు. అవసరమనుకుంటే షిఫ్టు పద్ధతుల మీద బోధించవచ్చు. మనసుంటే మార్గం లేకపోయిందా!

అవసరమైతే అదనంగా సెక్షన్లు ప్రారంభిస్తామంటూ విద్యా మంత్రి శాసనమండలి సమావేశంలో సెలవిచ్చారు. అవసరం వున్నదీ లేనిదీ తెలుసుకోవటం కష్టమైన పనిగాదు గదా? వచ్చిన దరఖాస్తులూ, వున్న సీట్లూ తెలియని విషయాలు కావుగదా? పక్షం రోజుల క్రితమే మా సంపాదకీయంలో సీట్ల కొరతను గురించి హెచ్చరిక చేశాం. విద్యార్థి లోకంలో ఏర్పడే అసంతృప్తి ఇతర రూపాలు తీసుకోక ముందే తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని హెచ్చరించాం. తోచిన సలహాలను గూడా యిచ్చాం.

అయినా ఈనాడు విద్యార్థులు సమ్మె చేయవలసిన పరిస్థితికి దారితీసింది. గుంటూరు విద్యార్థుల కోర్కెను బలపరుస్తూ అధికార పార్టీకి చెందిన వారితో సహా శాసనసభ్యులు ప్రకటన చేశారు.

విద్యా సంస్థల మేనేజిమెంట్లు కోరితే అదనపు సెక్షన్లకు అనుమతిస్తామని ప్రభుత్వం చెప్పటం, ప్రభుత్వంమీద నెపం వేసి మేనేజిమెంటు తప్పుకోవటంగాక వెనువెంటనే ఈ సీట్ల కొరతను తొలగించి, చదువుకోదలచిన ప్రతిఒక్కరికీ సీటు లేదనకుండా అవకాశం కలిగించేందుకు అనువైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాం. ఈ విషయంలో జాగు ఏమాత్రం క్షంతవ్యంగాదు.

కార్మిక స్థాయీసంఘ కార్మిక వ్యతిరేకత

జాతీయ లేబరు కమిషన్ సిఫారసులను గత నవంబరులో జరిగిన ఐ. ఎల్. సి. 28 వ సమావేశంలో దర్శించారు. సమ్మెచేసే హక్కు, ట్రేడ్ యూనియన్ల గుర్తింపు, వేతనాలు వగైరా ప్రధాన సిఫారసులను ఎ.ఐ.టి.యు.సి., యు.టి.యు.సి. లు వ్యతిరేకించాయి. ఆ తర్వాత హెచ్. ఎం. ఎస్. పార్టీనలేదు. అయితం వారిగా సిఫారసులను దర్శించవలసిందిగా. అన్నటి కార్మికమంత్రి ప్రతిపాదించగా, ప్రధాన అంశాలపై సిఫారసులు ఎ. ఐ. టి. యు. సి. వైఖరికి అనుగుణంగా లేవందున, సమావేశంనుండి ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధులు వాకౌటు చేశారు.

కార్మిక స్థాయీ సంఘ సమావేశం జరుగుతుందని ప్రకటించి, ఎజెండా పంపకంతోనే, స్థాయీసంఘం సమావేశంలో దర్శించే అంశాలు ఎ.ఐ.టి.యు.సి. వైఖరికి అనుగుణంగా వుండవని, గత సమావేశం నుండి ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధి వర్గం వాకౌట్ చేసిందని, అందుచేత యీ సమావేశంనుండి కూడా ఎ.ఐ.టి.యు.సి. ప్రతినిధులు వాకౌట్ చేయడంతప్ప, మరో ప్రయోజనంలేదనీ జూన్ 10వ తేదీన కేంద్ర కార్మిక మంత్రికి ఎ.ఐ.టి.యు.సి. రాసింది.

ఎ. ఐ. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్. వరోకంగా పై సలహానే యిచ్చాయి. అయితే, దేశంలోని పారిశ్రామిక సంబంధాల సమస్య పట్ల అనుసరించవలసిన ప్రధాన వైఖరిపై దర్శించే నిమిత్తం కేంద్ర కార్మికమంత్రిత్వశాఖ చొరవ తీసుకుని, ఎ ఐ. టి. యు. సి., హెచ్, ఎం, ఎస్,, ఐ. యన్.టి యు.సి ప్రతినిధులను సమావేశ పరచింది.

మూడు ప్రధానమైన కార్మికవర్గ సంస్థల మధ్య అంగీకారం కుదిరినట్లయితే, నూతన పరిస్థితుల్లో పారిశ్రామిక సంబంధాల సమస్యపట్ల కొత్త సూత్ర బద్ధమైన వైఖరిని అవలంబించేందుకు ఎ. ఐ. టి. యు. సి. ఆలోచిస్తోంది, దురదృష్టవశాత్తు, ఐ. యన్. టి. యు. సి. ప్రస్తుత ప్రభుత్వ విధానాలకే కట్టుబడి వుండటంతో, సంప్రదింపులను మధ్యలోనే ఆపివేసి వచ్చి వచ్చింది.

ట్రేడ్ యూనియన్ సంస్థ, ట్రేడ్ యూనియన్ల గుర్తింపు, సమ్మె చేసే హక్కు, ఐ. ఎల్. సి. కనియమం వగైరా వివిధ అంశాలతో కూడిన కార్మిక మంత్రిత్వశాఖయూపొందించిన మెమోరాండాన్ని స్థాయి సంఘానికి సమర్పించాడు. గత ఐ. ఎల్. సి. సమావేశంలో వ్యక్తమైన అభిప్రాయాలకిమనుగుణంగానే, పై మెమోరాండం తయారు చేయబడినట్లు తెలిపారు, కాని జాతీయ లేబరుకమిషన్ సిఫార్సులకంటే, కార్మిక మంత్రిత్వశాఖ అభిప్రాయాలు మరింత అభివృద్ధి నిరోధకంగా వున్నాయి. పారిశ్రామిక సంబంధాల కమిషన్లను నెలకొల్పాలని, ప్రస్తుతం వున్న పారిశ్రామిక సంబంధాల యంత్రాంగం కార్మికశాఖ విరంగళోద్యోగుల వలె పనిచేయడానికి కింద వుండాలని ఆ ప్రతిపాదనలో తెలిపారు.

ట్రేడ్ యూనియన్ల గుర్తింపు విషయంలో, రహస్య బాలెట్ పద్ధతికి వ్యతిరేకిస్తే, బహిరంగ పద్ధతికి అనుకూలత తెలిపింది. జాతీయ లేబరు కౌన్సిల్ సిఫార్సు చేసిన మేరకు 30 రోజులు సమ్మె చేసేందుకు కార్మికులకుగల హక్కును రద్దుచేసి, సమ్మెలను చట్ట విరుద్ధమని ప్రకటించుటకు ప్రభుత్వానికి యిది వరకే కల హక్కును అట్టే వుంచుకుంది. జాతీయ లేబరు కమిషన్ చేసిన యితర కార్మిక వ్యతిరేక ప్రతిపాదనలు అలాగే వున్నాయి.

పైన పేర్కొనబడిన మెమోరాండంలో కార్మిక మంత్రిత్వశాఖ తెలియచేసిన అభిప్రాయాలు ఎలా వున్నదీ, ప్రస్తుతం అమలులోవున్న విధానానుకూడా, మరింత అభివృద్ధి నిరోధకంగా ఎలా మార్చినదీ, యజమానులతోను, ఐ. యన్. టి. యు. సి తోను ప్రభుత్వం సమ్మతైన్. కార్మికస్థాయీ సంఘాన్ని అభివృద్ధి నిరోధక సంఘాలు ఎలా పెరుతున్నదీ, కేంద్ర కార్మిక మంత్రితో, జూలై 8 వ తేదీన శ్రీ ఎస్. ఏ. డాంగే నాయకత్వాన ఎ. ఐ. టి. యు. సి ప్రతినిధి వర్గం జరిపిన సమావేశంలో తెలియజేసింది.

ఇందు కోసం కార్మిక స్థాయీ సంఘ సమావేశం జరిపేకంటే, ప్రభుత్వ అభివృద్ధినిరోధక పారిశ్రామిక విధానాన్ని, అభివృద్ధికర పద్ధతిలో మార్చుకొనే అంశం ఆలోచించాలని చెప్పారు.

లేఖల మార్పిడి

స్థాయీసంఘ సమావేశంలో తర్పులు జరిపిన అనంతరం కొత్త కార్మికవిధానాన్ని రూపొందిస్తామనీ, అందుచేత ఎ. ఐ. టి. యు. సి. యీ సమావేశంలో పాల్గొనవచ్చునని కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్య తిరిగి రాశారు.

జూలై 15 వ తేదీన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ న్యూఢిల్లీకి తిరిగి వచ్చినత్వాత, దేశ పారిశ్రామిక సంబంధాల విధానాన్ని అభివృద్ధికర పద్ధతుల్లో పునర్నిర్మించవలసిన అవసరత కలదని ఎ. ఐ. టి. యు. సి. తరపున శ్రీ ఎస్. ఎ. డాంగే, హెచ్. ఎం. ఎస్. తరపున శ్రీ మహేష్‌దేశాయ్, యు. టి. యు. సి. తరపున శ్రీ కంకన్‌నాయర్ అమెకు రాశారు. ముందుగా ట్రేడ్‌యూనియన్ ప్రతినిధులతో ఉన్నతస్థాయిలో ప్రభుత్వం తర్పులు జరిపిన తర్వాతనే, స్థాయీసంఘ సమావేశం జరపడం ప్రయోజనకరమైనదని వారు తెలిపారు.

(జూలై 19 వ తేదీ న్యూ యేజ్‌లో ప్రధానికి డాంగే రాసిన లేఖ పూర్తిపాఠం ప్రకటించబడింది.)

"ట్రేడ్ యూనియన్ల సమస్యపట్ల, పారిశ్రామిక సంబంధాల సమస్యల పట్లనూ తన విధానాన్ని అవలంబించాల్సిన అవసరత కలదని మీరు వెలిబుచ్చుతున్న ఆందోళనలో నేను కూడా పాలుపంచుకుంటున్నాను" అని ప్రధాని తెలియజేస్తూనే, స్థాయీసంఘ సమావేశంలో పాల్గొనవలసిన అవసరత కలదని జూలై 17 న ప్రధాని రాసిన సమాధానంలో తెలిపారు. అదే రోజు ఉదయం ఆమె పర్యటనకు వెళ్ళిపోయినందున, ఆ వైఖరి అవతరణ యోగ్యంకాదనీ, అస్థిరత్వంతో కూడుకుని వున్నదనీ ఆమెకు తెలియజేయడం సాధ్యం కాలేదు.

కార్మిక స్థాయీసంఘం యింతకుపూర్వం చేస్తున్నట్లుగా, మెజారిటీ వోటింగు మేరకుగాని, అధికసంఖ్యాకుల అభిప్రాయం మేరకుగాని నిర్ణయించే స్థితి పునరావిర్భవించడం మరింత కష్టసాధ్యం అవుతుందనీ, అందుచేత, కార్మికమంత్రిత్వశాఖ దీనిని ప్రతిపక్షం సంబంధించిన అంశాలుగా భావించక స్థాయీసంఘ సమావేశాన్ని బాయికాట్ చేయాలని శ్రీ యస.ఎ.డాంగే నాయకత్వాన జూలై 17 న కార్మిక మంత్రిత్వశాఖ వద్దకు వెళ్ళిన ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధివర్గం తెలిపింది.

మంకుపట్టు

ఇంత జరిగినప్పటికీ, కార్మిక మంత్రిత్వశాఖ తన పట్టిన పట్టు విడిచిపెట్టక, స్థాయీ సంఘ సమావేశాన్ని రోగిన ప్రకటించిన తేదీలలోనే జరిపింది.

ఈ సమావేశంవల్ల ప్రయోజనకరమైన పనియేమీ జరగకనే నిర్ధారణకు వచ్చి, సమావేశంలో పాల్గొనరాదని ఎ. ఐ. టి. యు. సి. నిర్ణయించింది. యు. టి. యు. సి. కూడా అదే నిర్ణయానికి వచ్చింది.

ఎ. ఐ. టి. యు. సి., యు. టి. యు. సి లతో తన వద్దకొనే హెచ్. ఎం. ఎస్. కూడా అంగీకరించినా, స్థాయీసంఘ సమావేశంలో పాల్గొనాలని హెచ్. ఎం. ఎస్. కార్యవర్గం యీనెల ప్రారంభంలో నిర్ణయించిన దృష్ట్యా యీ సమావేశంలో పాల్గొన్నారు.

అయినప్పటికీ సమావేశానంతరం, హెచ్. ఎం. ఎస్. ప్రధాన కార్యదర్శి శ్రీ మహేష్ దేశాయ్ యిలా చెప్పాడు:

"హెచ్. ఎం. ఎస్. సమావేశంలో పాల్గొన్నా, ప్రధాన అంశాలపైన భిన్నాభిప్రాయం తెలిపింది. అందుచేత, స్థాయీ సంఘంచేసిన పని నిర్ణయాల విషయంలో ఏకాభిప్రాయం అనే మనస్తేలేదు. కాని, పారిశ్రామిక సంబంధాల రంగంలో తమ అధికారాలను వదలుకోడానికి యిష్టగించని ప్రభుత్వానికి చెందిన అధిక లాభాపేక్షకులు, కార్మికుల విశ్వాస ప్రకటనకు అంగీకరించని ఐ. ఎన్. టి. యు. సి. మద్దతు మాత్రం వాటికి వుంది.

నిర్ణయాల వివరాలను అధికారులే రాసుకోడంవల్ల, పూర్తి వివరాలు అందకపోయినా, ఆ సమావేశంలో

(మిగతా 3వ పేజీలో)

శ్రీ కె. జి. శ్రీవాత్సవా

లేఖలు

నా భర్తను మేజిస్ట్రేటు దగ్గర హాజరుపర్చాలి

మహాశయా!

కర్నూలు జిల్లా, నందికొట్కూరు తాలూకా మెణగోడు గ్రామ వాస్తవ్యుడైన నా భర్త శ్రీ మండ్ల సుబ్బారెడ్డిని విప్లవ కమ్యూనిస్టులకు సంబంధించిన బుట్రశేసులో వున్నాడని జూలై 30 వ తేదీ రాత్రి 7½ గంటలకు కర్నూలుకు దగ్గరవున్న ఆలంపూర్ చౌరాస్తాలో పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది.

ఇంతవరకు నా భర్తను ఎక్కడ వుంచినదీ తెలియజేయలేదు. అందువలన నా భర్తకు పోలీసులవలన ప్రాణాపాయం జరుగుతుందేమోనని ఆందోళన చెందుతున్నాను.

కనుక వెంటనే నా భర్తను మేజిస్ట్రేటు వారివద్ద హాజరుపర్చునట్లు ప్రభుత్వం, అన్ని రాజకీయ పార్టీలవారు కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు
ఎ. లక్ష్మమ్మ

నక్సలైట్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదు

మహాశయా!

కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా లింగాయగూడెం గ్రామ వాస్తవ్యుడైన నేను విప్లవ కమ్యూనిస్టుపార్టీతో గానీ, నక్సలైట్‌పార్టీతో గానీ సత్సంబంధమేమీ లేదు. ఆ పార్టీల కార్యక్రమాలతో నాకెలాంటి సంబంధంలేదు. వ్యక్తిగత హింసా దౌర్జన్య విధానాలు నమ్మలేదనే రాజకీయాలు భారతదేశ పరిస్థితులకనుగుణమైనవికావని నేను నమ్ముతున్నాను. ఈ రీతిగా ప్రకటించడం ఉద్యమాలు పెంపొందకపోగా అందుకు తీరనిష్టం జరుగుతుందని నేను గట్టిగా విశ్వసించుతున్నాను. అందువల్ల విప్లవ కమ్యూనిస్టు పార్టీతో గానీ, శ్రీకాకుళం నక్సలైట్ గ్రూపుతో గానీ నాకెలాంటి సంబంధములేదని తెలియజేయుచున్నాను.

ఇట్లు,
పులి సుబ్బారావు, లింగాయగూడెం,

పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్‌లో టీచర్ల రిట్రెంచ్‌మెంట్ ఆపాలి

మహాశయా!

వి. ఇ. డి. ఉపాధ్యాయులు, పెద్దతరగతి గ్రేడు ఉపాధ్యాయులు, వారికోసాటు ఆనెక్సను లకు దోధించే పండితులు మొదలయిన ఇతర ఉపాధ్యాయులు రిట్రెంచ్ కావలసిన పరిస్థితి తీవ్రం త్వర అనంతరం కలుగుచున్నట్లుగా తెలియచున్నది. ఈ విషయంలో గవర్నమెంటువారు 1968 సంవత్సరంలో నిర్ణయించిన గరిష్ట పరిమితి సంఖ్యకు అదనపు సెక్షన్లు ఏర్పాటు జరిగాయని ప్రతిబంధకంగా ఉన్నాయని వాటిని 1970-71 సంవత్సరంలో ఏర్పడిన విపరీత పరిస్థితుల దృష్ట్యా పరిరక్షించకపోతే ఈ రిట్రెంచ్‌మెంటు నివారించడం కష్టమని తెలియచున్నది.

జిల్లా పరిషత్తు సెక్రటరీ కూడా చాలా ఆందోళన పడుతూ విద్యాశాఖ దైర్యత్వమును సెక్షను నిర్మాణ విషయమున 1968 సంవత్సరపు నియమములను పరిరక్షించవలసిందిగా కోరినట్లు తెలియచున్నది.

హైయ్యర్ సెకండరీ పాఠశాలలో గత సంవత్సరము 11 వ తరగతి, ఈ సంవత్సరము 12 వ తరగతి రద్దు కావడంవల్లను, క్రింది తరగతులలో అడ్మిషన్లు తగ్గి పోవడంవలనను ఈ విపరీత పరిస్థితి ఏర్పడినట్లు స్పష్టమౌతున్నది.

కాబట్టి విద్యాశాఖ అధికారులు యీ పరిస్థితులను పునరాలోచించి 1968 కావించిన ఉత్తరువులు సవరించాలి. 1969-70 లో పనిచేసిన ఏ ఉపాధ్యాయులు గూడా తమ విద్యా సంవత్సరములో తొలగింపబడరని వెంటనే ఉత్తరువులు జారీచేసి రిట్రెంచ్‌మెంటు ప్రమాదాన్ని నివారు చేయవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇట్లు,
డి. కామేశ్వరరావు,
కన్వీనరు
పశ్చిమగోదావరిజిల్లా యునైటెడ్ యాక్షను కమిటి.

నెల్లూరుజిల్లాలో టీచర్లకు బత్తాలురాని దుస్థితి

మహాశయా!

1970 మేనెలలో జరిగిన సంవత్సరాంతి ఎన్నికలకు బుర్రారెడ్డిపాళెం, కావలి వగైరా సమితులనుండి ఉపాధ్యాయులు ఉపయోగిత సమితిలో పోటీగు అభిర్థులుగా నిలబడినారు. కాని ఉపయోగిత సమితి వి. డి. ఓ. నిరికి రావలసిన టి. ఎ. మరియు డిఏలలో 50 శాతం మాత్రమే యిచ్చి మిగతా యాభై శాతం తమకు రావలసినదిగా చెప్పి వంపారు.

కాని అలా కాకుండా యింతవరకు వంపలేదు. కాని అధికారులు ఈ విషయంలో శ్రద్ధ చేసుకొని టీచర్లకు న్యాయం చేకూర్చవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
యం. రాజశేఖరయ్య.
కార్యదర్శి,
నెల్లూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్.

నా భర్త, నా కుమారుణ్ణి పోలీసుల నుండి విడిపించి మాకు చూపాలి

మహాశయా!

నా భర్త శ్రీ తొట్టెంపూడి కోటయ్య. నా కుమారుడు తొట్టెంపూడి వెంకటేశ్వర్లు లను ఈనెల 8 వ తేదీ ఉదయం 8 గంటలకు కావలి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరున్నూ, మరి 4 గురు కానిస్టేబుళ్ళు కలిసి వచ్చి నిద్రమందాలమీద నుండే లేపి తీసుకొనిపోయారు. నిర్దోషులైన నా భర్తను, కుమారుణ్ణి ఎవ్వటికి తీసుకొని పోతున్నారని ప్రశ్నించగా బెదిరించి ఏమీ చెప్పకుండా పోలీసు వ్యాన్‌లో ఎక్కించి ఎవ్వటికో తీసుకొని పోయారు.

మా వ్యవసాయం కందుకూరు తాలూకా పెరిదేపి. రెండు సంవత్సరాలుగా పిల్లలను చదివించుకొనుటకు కావలివచ్చి జీవనాధారంగా కాపుర ము ం టు న్నా ము, నా కుమారుడు వెంకటేశ్వర్లు ఏ. యు. సి, ప్యానలు, పైపు, షార్టు హ్యాండు నేర్చుకొంటూ యున్నాడు. నా భర్తగాని, నా కుమారుడు గాని ఎలాంటి నేరాలు చేయలేదు. ఎలాంటి రాజకీయాలు గూడా లేవు.

కాని, వారిపట్టుకొని నక్సలైటు కార్యకలాపాలతో సంబంధం ఉన్నట్లుగా భావించి పట్టుకు పోయినట్లుగా భావించబడుతున్నది. మా కుటుంబానికి నక్సలైటు రాజకీయాలతో గాని, మరే ఇతర రాజకీయాలతోగాని గాని ఎలాంటి సంబంధాలు లేవు. నా భర్త శేషం పొగాకు వ్యవసాయం చేసుకొంటూ మా పేద కుటుంబాన్ని పోషిస్తూ వున్నారు.

కనుక పోలీసులు పై విధంగా ఏ నేరాలో పనా లేకుండాను, ఏ కారణమూ చెప్పకుండాను, నిర్బంధించి తీసుకొనిపోవడం చాలా అన్యాయం, పైగా వారిని ఎవ్వటికి తీసుకొనిపోయారనే దీ వ్రాయ కుండుటనే తెలియజేయడం లేదు. నా భర్తకు, కుమారుడికి ఎటువంటి అపదలు సంభవించినదోనని నేను నా పిల్లలు చాలా భయపడుతున్నాం. కనుక ప్రభుత్వ ఉన్నతాధికారులు యీ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని, నా భర్త, కుమారులను వెంటనే పోలీసులనుండి విడిపించి మాకు చూపించవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు,
తొట్టెంపూడి పార్వతమ్మ.

రిజర్వుబ్యాంకు ఉద్యోగస్తుల నిరసన

హైదరాబాద్, ఆగస్టు

పాట్నా రిజర్వుబ్యాంకు ఉద్యోగస్తులకు షోకాజ్ నోటీసులు యిచ్చినందుకు నిరసన తెలుపుతూ, హైదరాబాద్ రిజర్వుబ్యాంకు ఉద్యోగస్తులు నేడు ఒక పెద్ద ఊరేగింపుచేశారు.

కేంద్ర యూనియన్ ఆదేశానుసారం ఈ పూరేగింపు జరిగినది యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డి చెప్పాడు.

శ్రీ దావన్ వరదబాధిత ప్రాంతాలు సందర్శన

కలకత్తా, ఆగస్టు 8

ఉత్తర బెంగాల్‌లో జల్‌పాయిగురి మొదలగు వరదబాధిత ప్రాంతాలలో రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్. యస్. ధావన్, నీటి పారుదల వ్యవహారాల సంహాదారైన శ్రీ ఎ. కె. ఘోష్ బాంకా ఇతర అధికారులు పర్యటిస్తున్నారు.

వరదబాధిత ప్రజల సహాయార్థం లక్షల రూపాయలు విలువచేసే మందులను కూడా పంపాము. నలుగురు మెడికల్ స్పెషలిస్టులూడా రేపు అక్కడనుండి జల్‌పాయ్ గురికి బయలు దేరుతున్నారు.

దేశ పునర్నిర్మాణం యువతరం బాధ్యత

ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

దేశ పునర్నిర్మాణ కృషిలో పాల్గొనవలసిందిగా యువతరానికి ప్రధాని శ్రీమతి గాంధీ నేడు పిలుపు యిచ్చారు.

విజ్ఞాన భవన్‌హాల్‌లో యువ దినోత్సవాలను ప్రారంభోత్సవంచేస్తూ మతోన్మాదం ప్రాంతీయోన్మాదం, భాషోన్మాదంను ప్రోత్సహించే విచ్ఛిన్నకర శక్తులను అంతం చెయ్యాలన్నారు. ఇది యువతరం బాధ్యతని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను దీటయిన కృషితో కాంతియుతంగా పరిష్కరించగల్గే దిట్టం చూడటానికి వారు సిద్ధంగా ఉండాలని ప్రధాని అన్నారు.

యువతరం స్వయంగా తమ కాళ్ళపై నిలబడేందుకు కృషిచేసి విద్యోద్యోగం, వేతనికం, వెనుకబాటుతనం నుండి దేశాన్ని విముక్తి చేయాలని ఆమె అన్నారు.

250 పడకలతో ఆసుపత్రి:

విజయనగరంలో నెలకొల్పాలని విజ్ఞప్తి

విజయనగరం, ఆగస్టు 10

విజయనగరంలోని అన్ని ఆసుపత్రులను ఏకం చేసి- హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిగా రూపొందించి కనీసం 250 పడకల వసతి గల ఆసుపత్రిగా రూపొందించాలని, విజయనగరం కమ్యూనిస్టు పార్టి నాయకుడు ఒక మెమోరాండంలో జిల్లా మెడికల్ ఆఫీసర్సు కోరారు.

విజయనగరంలో జిల్లా మెడికల్ ఆఫీసర్కు కమ్యూనిస్టుపార్టి నాయకుడు శ్రీ మొకర అప్పారావు ఒక మెమోరాండం సమర్పించాడు.

ప్రస్తుత మున్న ఆసుపత్రులను కేవలం డిస్పెన్సరీలుగా మార్చితే అందరికీ వైద్య సౌకర్యంకలుగుతుందని ఆమెమోరాండంలో కోరారు.

అంతేగాక 50 పడకలతో దాదా మెట్టవద్ద టి. బి. శానిటోరియం నెలకొల్పాలని కూడా కోరుతూ దరఖాస్తు చేశారు.

మహారాజా ఆసుపత్రిలో ఇద్దరు డాక్టర్లు తమతో తాము పోటీపడి రోగులకు సరైన వైద్యం చేయనందున వారిలో ఏ వేళ ఈనెల 8 వ తేదీన ప్రాంతి అధ్యక్షులు శ్రీ పి. విజయమూర్తి అధ్యక్షతన జరిగింది.

ప్రధాన కార్యదర్శి పట్టణ ఎదుర్కొన్న వివిధ సమస్యలను గురించి మాట్లాడుతూ 3 వ పే కమిటీ కాలాన్నిలిక సాయం, 4 వ తరగతి, లైన్‌స్టాఫ్ కనీసవేతనం నిర్ణయం ప్రమోషన్లు, పెన్షన్లు తదితర సమస్యల గురించి వివరించాడు.

కేంద్ర యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పరిహార్ ప్రసంగిస్తూ పోలీసుల దమనకాండ, విద్యుత్‌షాక్‌వల్ల పట్టణం ఎదుర్కొంటున్న యిబ్బందులు తదితర సమస్యలను వివరించారు. సహాయ ప్రధాన కార్యదర్శి, కోరాడ కారి శ్రీయుతులు క్యాంటిన్, మురళీధర్ నిర్మాణ సమస్యలపై మాట్లాడారు.

ఆంధ్రా పర్కిలి కార్యదర్శి శ్రీ ఎం. జనార్దనరావు ప్రసంగించిన అనంతరం ప్రాంతి తరపున ప్రధాన కార్యదర్శికి సూట్ కేసు అందజేయబడింది. ప్రాంతి కార్యదర్శి శ్రీ అబ్దుల్‌హమీద్ వందన సమర్పణ చేశాడు.

మంగళగిరి గాంధీ నగర్, ఇళ్లస్థలాలకు ముఖ్యమంత్రి వాగ్దానం

మంగళగిరి, ఆగస్టు 10

గత ఆరోజుల గాంధీ జయంతిరోజున మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూమి స్థలంలో ఇండ్లు వేసిన 300 మందికి పైగా ప్రజలకు రిజిస్ట్రేషన్ అధికారం యిస్తానని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి శ్రీ రామలింగారాజు హామీ యిచ్చారు.

మంగళగిరి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఆస్థలం నేరం వేయడానికి ప్రయత్నించుతున్న సందర్భంలో ఇండ్ల స్థలాల ఆక్రమణదారుల తరపున ముఖ్యమంత్రి, దేవాదాయశాఖమంత్రులవద్దకు శాసనసభ్యులు కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ పై. వి. కృష్ణారావు, శ్రీ కనవర్తి నాగయ్య, యం. యం. పి. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు, ఎమ్. ఎల్. ఏ. చిమ్మన నాగభూషణం, తొట గోవయ్య రాయబారం వెళ్ళిన సందర్భంలో మంత్రులు పై వాగ్దానం చేశారు.

బంజరు సాగుదార్లపై కేసులు రద్దుచేయాలి

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి

మండపేట, ఆగస్టు 10

మారవపురం, కపిశేశ్వరపురం, తాళ్ళపూడి, యాతపర్రు గ్రామాలలో ఇండ్లు సాగుదార్లపై ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులను వెంటనే రద్దుచేయవలెనని రామచంద్రపురం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం కోరింది.

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశం మండపేటలో శ్రీ బండారు లక్ష్మణస్వామి అధ్యక్షతన ఆగస్టు 5 వ తేదీ జరిగింది.

ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీహనుమంతు వెంకటనర్సయ్య హాజరై భూఆక్రమణ పోరాట ప్రాముఖ్యతను గురించి వివరించారు.

శ్రీ వెన్నేటి సుందరరామారావు మృతికి సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానం ఆమోదించారు.

ఇళ్ళస్థలాలకు వెంటనే పట్టాలు యివ్వాలని మరొక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరారు.

రామేశ్వరం పారెస్టు భూమి పేదలకు పట్టాల కివ్వాలి

పెద్దాపురం, ఆగస్టు 8

పెద్దాపురం తాలూకా వాడపిమ్మనూరు గ్రామంలో ఆగస్టు 5 వ తేదీ రామేశ్వరం పారెస్టుబీటుకు చెందిన భూమికొరకు మహాధర్నా జరిగింది. శ్రీ ఇత్తుల దండ్రయ్య అధ్యక్షత వహించారు.

సభకు ఆరు గ్రామాలనుండి వందమంది ప్రతినిధులు హాజరైనారు. జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు, శ్రీ ఇళ్ళ అప్పారావు, నక్కిన వంకటరి, శ్రీ రాజారి చిన్నబ్బాయిగార్లు పాల్గొన్నారు.

ఆయా గ్రామాలనుండి ఇద్దరు చొప్పున 15 మందితో కార్యవర్గం ఎన్నికైనది. పారెస్టుగా ఏలవబడుతున్న రామేశ్వరం పారెస్టు భూమి వేలాది ఎకరాలు సాగుకు లాయకీ అయివున్నది. కానుక దీన్ని భూమి లేని హరిజనుల వ్యవసాయ కార్మికులకు పంచకం చేయవలసిందిగా మహాధర్నా తీర్మానించింది.

దుగ్గిరాల వెంకటేశ్వరరావు మృతి

విజయవాడ, ఆగస్టు 10

ఆంధ్రరాష్ట్రంలో, యితర రాష్ట్రాలలో అనేక పౌరాణిక, సాంఘిక, చారిత్రాత్మక నాటకాలు ప్రదర్శించి జేసిన శ్రీ దుగ్గిరాల వెంకటేశ్వరరావు ఈ నెల 7 వ తేదీన తమ స్వగ్రామమైన అంగలూరులో హృద్రోగం వల్ల మృతిచెందాడు.

లైన్‌స్టాఫ్ విజయవాడ బ్రాంచి సమావేశం

విజయవాడ, ఆగస్టు 9

విజయవాడ పట్టణ ఎఫ్. సి. ఆఫ్ ఇండియా లైన్ స్టాఫ్ బ్రాంచి సర్వసభ్య సమావేశం ఈనెల 8 వ తేదీన బ్రాంచి అధ్యక్షులు శ్రీ పి. విజయమూర్తి అధ్యక్షతన జరిగింది.

ప్రధాన కార్యదర్శి పట్టణం ఎదుర్కొన్న వివిధ సమస్యలను గురించి మాట్లాడుతూ 3 వ పే కమిటీ కాలాన్నిలిక సాయం, 4 వ తరగతి, లైన్‌స్టాఫ్ కనీసవేతనం నిర్ణయం ప్రమోషన్లు, పెన్షన్లు తదితర సమస్యల గురించి వివరించాడు.

కేంద్ర యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పరిహార్ ప్రసంగిస్తూ పోలీసుల దమనకాండ, విద్యుత్‌షాక్‌వల్ల పట్టణం ఎదుర్కొంటున్న యిబ్బందులు తదితర సమస్యలను వివరించారు. సహాయ ప్రధాన కార్యదర్శి, కోరాడ కారి శ్రీయుతులు క్యాంటిన్, మురళీధర్ నిర్మాణ

ప్రభుత్వ రంగ సంస్థలు

యాజమాన్య బోర్డులలో కార్మికులకు ప్రాతినిధ్యం

తంతి, తపాలా జాతీయ సమాఖ్య మహాసభలో యంగ్‌టర్క్ శ్రీ మోహన్ ధారియా ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 8

జాతీయం చేసిన సంస్థల యాజమాన్యంలో డైరెక్టర్ల బోర్డులలో మూడవవంతుస్థానాలు కార్మికులప్రతినిధులకు కేటాయించాలని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు, యంగ్‌టర్క్ నాయకులు శ్రీ మోహన్‌ధారియా నేడిక్కడ తంతి-తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య 12వ వార్షికోత్సవ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు. సభకు ముందు రెండు వేల మందితో ఊరేగింపు జరిగింది.

కంపెనీల యాజమాన్యంలో ఉద్యోగులు పాల్గొనటానికి అనుమతించకపోయి నట్లయితే ఆ కంపెనీలను జాతీయం చేసినట్లుగా పరిగణించటం సాధ్యపడదని శ్రీమోహన్‌ధారియా అన్నారు.

సభకు తంతి-తపాలా జాతీయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎం. డి. మిశ్రా అధ్యక్షత వహించారు.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ డి. జ్ఞానయ్య, ఎ.పి.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజహంపదూర్‌గౌడ్ ప్రభృతులు తంతి-తపాలా ఉద్యోగుల సమస్యలు, జాతీయం చేసిన సంస్థల యాజమాన్యం లోపాలు తదితరాలను గురించి ప్రసంగించారు.

శ్రీ మోహన్ ధారియా తన ప్రసంగంలో ఇంకా ఈ క్రింది విషయాలు చెప్పారు. ప్రభుత్వం గతంలో ఎన్నో హామీలను ఇచ్చింది వాటిలో ఏవీ ఇప్పటి వరకు అమలు జరగలేదు.

దేశంలోని అన్నివర్గాల ప్రజలకు సమాన అవకాశాలు లభించే విధంగా, దేశంలోని

కార్మికవర్గం ఉద్యోగుల సర్వీసు పరిస్థితులను మెరుగు పర్చేందుకు, సామాజిక వ్యవస్థను మార్చేందుకు తీసుకొనే తుది విషయమై ఇచ్చిన హామీలను ఇంకా అమలుపర్చటం జరగలేదు అని శ్రీ మోహన్ ధారియా విమర్శించారు.

కుక్కగొడుగు యూనియన్లు

బలమైన యూనియన్లను గుర్తించడానికి బదులుగా ప్రభుత్వం కుక్కగొడుగు యూనియన్లు బయలుదేరటానికి అనుమతించి ప్రోత్సహిస్తున్నదని శ్రీ మోహన్ ధారియా తీవ్రంగా విమర్శించారు. ప్రతి పరిశ్రమలోను ఒకే యూనియనే ఉండాలి అని ఆయన అన్నారు.

కంపెనీల యాజమాన్యంలో కార్మికులు పాల్గొనే విషయమై కృషి, ఒకే యూనియన్ సిద్ధాంతాన్ని ప్రధానమైన డిమాండ్లుగా మహాసభలో చర్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సిగ్గుచేటు

రైల్వేలు ఇతర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకుఉన్న సౌకర్యాలతో పోలిస్తే తంతి తపాలాశాఖ ఉద్యోగులకుసమానమైనటువంటి సౌకర్యాలు లేకపోవటం సిగ్గుచేటని, కనీసం ఉద్యోగులకు సిబ్బందికి ఆ మంత్రిత్వశాఖ వివాహ సౌకర్యాలుకూడా ఏర్పాటు చేయలేకపోయిందని శ్రీ ధారియా విమర్శించారు.

శ్రీ మిశ్రా ప్రసంగం

సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎం. డి. మిశ్రా మాట్లాడుతూ రాష్ట్రాంగంలోని ప్రాథమిక హక్కులలో అన్ని సంస్థల కార్మికులకు కనీసవేతనం నిర్ణయించే చట్టాలనిర్మాణ చేయాలని అన్నారు.

తంతి-తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. శ్రీవాస్తవ మాట్లాడుతూ, ఉద్యోగుల సర్వీసు పరిస్థితులు మెరుగు పర్చటానికి ఏ అండ్ టి సర్వీసు కనీసం మెరుగు పర్చేందుకు ఉపకరించే నిర్మాణాత్మకమైన సలహాలను స్వీకరించేందుకు తమ శాఖ సిద్ధంగా ఉంటుందని అన్నారు.

తమ శాఖలో ఉద్యోగులలో నాలుగు శాతం మంది మాత్రమే వివాహ సౌకర్యాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సిబ్బందికి క్వార్టర్స్ నిర్మాణానికి 16 కోట్ల రూపాయలు కేటాయించటం జరిగిందని శాఖలో ఉన్న ఉద్యోగుల సంఖ్యను చూస్తే ఈ డబ్బు చేరికి చాలనంత తక్కువని అయన అన్నారు.

జాతీయం చేసిన బ్యాంకులు జీవితబీమా సంస్థలవారు అప్పులివ్వటానికి ముందుకు వచ్చి నట్లయితే సాధ్యమైనంతమేరకు ఇండ్లనిర్మాణ విషయాన్ని పరిశీలించేందుకు తంతి తపాలా శాఖ సిద్ధంగా ఉందుందని ఆయన అన్నారు.

శ్రీ జ్ఞానయ్య ప్రసంగం

ఒక పరిశ్రమలో ఒకే యూనియన్ ఉండాలన్న విధానాన్ని ప్రభుత్వం అమలుపరచాలని, ఉద్యోగులలో మద్దతులేని కుక్కగొడుగు యూనియన్లను అనుమతించరాదని పోస్టుమన్ ఉన్నత కార్యదర్శి శ్రీ డి. జ్ఞానయ్య ఉద్ఘాటించారు.

ఒక అధికారి అనిచేత ప్రవర్తనను గూర్చి ఉన్నతాధికారుల దృష్టికి తేవటానికి ప్రయత్నించినందుకు కొందరు ఉద్యోగులను నిర్బంధంగా రిటైర్ చేయటానికి పాల్పడ్డ తంతి-తపాలాశాఖ వైఖరిపై విధానాన్ని ఆయన ఖండించారు.

రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బాచిలాల్ గోపాల కృష్ణయ్య, ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజహంపదూర్‌గౌడ్, శ్రీ పి. రామమూర్తి, ప్రభృతులు ప్రసంగించారు. జాతీయ సమాఖ్య 12 వ వార్షిక మహాసభ నాలుగు రోజులపాటు జరుగుతుందన్న విషయం పాఠకులకు విదితమే, మహాసభ సమావేశాలు రేపటి నుండి జరుగుతాయి. దేశంలో తంతి-తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక విషయాలపై మహాసభ నిర్ణయాలు గైకొంటుంది

శ్రీ శ్రీనివాసరావు స్వాగతం

సభా ప్రారంభాన అహ్వాన సంఘాధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు స్వాగతం చెబుతూ, విజయవాడలో ఈ మహాసభ జరగడం సంతోషించదగ్గ విషయమని, బహుశా రాష్ట్ర రాజధానిగా కాని కనీసం జిల్లా కేంద్రం గాకుండావున్న పెద్ద పట్టణ మిదొక్కటే అవుతుందని, అయినప్పటికి వ్యాపార కేంద్రంగా, అయిదు దిన పత్రికల ప్రచురణ స్థానంగా, ఇతర రంగాల్లో ప్రముఖ పట్టణమని అన్నారు.

విజయవాడ 'బి' క్లాసు పట్టణంగా పరిణమించాలని, మూడో డివిజన్ నుండి ప్రవేశపెట్టాలని, పోస్టల్ ఉద్యోగులకు గృహవసతి, మెయిల్ ఓవర్సీకు అలవెన్సు పెంచాలని, లైన్‌స్టాఫ్ రక్షణ నిమిత్తం పవర్ గార్డింగ్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

వక్తలను పరిచయంచేస్తూ జాతీయ సమాఖ్య ఉన్నత కార్యదర్శి శ్రీ డి. జ్ఞానయ్య ప్రసంగించుతూ, సమ్మె అనంతరం మొట్టమొదటి సారిగా జరుగుతున్న జాతీయ సమాఖ్య ప్రాధాన్యత ఎంతో గలదని, దేశం ఎదుర్కొంటున్న దారుణతను దృష్టిలో వుంచుకొని, ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన నిర్ణయాలను చేయగలదని అన్నారు.

సమ్మె అనంతరం ప్రభుత్వం కక్ష సాధింపు తర్యలను కొనసాగించుతూనే వున్నదని, జాతీయ సమాఖ్యను దెబ్బతీస్తే, 16 జాతీయ సంఘాలకు గుర్తింపు ఇవ్వడము జరిగిందని నిరసన తెల్పారు.

ఈ విధానాలను ప్రభుత్వం మార్చుకొనక పోతే పారిశ్రామిక కాంతి నెలకొల్పడం అసాధ్యమని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.

ఊరేగింపు

మహాసభ ప్రారంభించే ముందు ప్రతినిధులు పురవీధుల్లో ఊరేగింపు జరిపారు.

బాడ్జీలు ధరించిన తంతి-తపాలా ఉద్యోగులు 2 వేల మందికి పైగా పూరేగింపులో పాల్గొన్నారు. తంతి-తపాలా ఉద్యోగులు జాతీయ సమాఖ్య పర్యిల్లాలి. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు విరమించాలి అనే నినాదాలతో సాగిన ఊరేగింపు రైల్‌మిల్స్ హౌజుగా జరిగే సభాస్థలికి చేరుకొంది, హాలు లోపల, వెలుపలా ఏ మాత్రం ఖాళీలేకుండా నిండిపోయింది.

కేరళ కాంగ్రెస్ కార్యవర్గ చర్చలు

కొట్టాయం, ఆగస్టు 9

మధ్యంతర ఎన్నికల్లో తమపార్టీ పైకి తరిగి తుడిచిపెట్టబడినమిత్యదానికి నేడిక్కడ జరిగిన కేరళ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం తిరిగి ఆగస్టు 12 న కొచ్చిన్‌లో సమావేశం కావడానికి వాయిదా వేసింది.

కమ్యూనిస్టేతర సంఘటనకు తర్యలు తీసుకోవాలన్న తీర్మానాన్ని కూడా నేడు చర్చించారు. ఈ విషయాన్ని రానున్న సమావేశంలో తిరిగి చర్చించాలని నిర్ణయించారు.

సీట్ల పంపిణీపై చర్చించడానికి ఐక్యసంఘటన పార్టీలు ఆగస్టు 11 న కొచ్చిన్‌లో సమావేశ మౌతున్నవి.

ఆగస్టు 12 రోజు ఐక్యసంఘటనలోని పార్టీలతో గౌరవ ప్రదమైన అంగీకారం కుదరనిచో పార్టీ స్వతంత్రంగా పోటీ చేయాలన్న గట్టి అభిప్రాయం వ్యక్తమైందని పార్టీ అధ్యక్షుడు శ్రీ. కె.ఎం. జార్జి చెప్పారు.

తమకు బలమైన, ప్రతిష్ఠాకరమైన స్థానాలను ఇతరులకు వదిలివేసే ప్రాతిపదికపై ఎటువంటి అంగీకారానికి రాగూడదని కార్యవర్గం స్పష్టీకరించిందన్నారు.

మార్క్సిస్టుల నిర్ణయం

మార్క్సిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి. కరక కొటిలాపార్టీ, కేరళపోరాటసమితితో కలిసి రానున్న మధ్యంతర ఎన్నికల్లో అత్యధిక స్థానాలకు పోటీచేస్తుందని శ్రీ నంబూద్రిపాద్ నేడు త్రిసూర్‌లో చెప్పారు.

ప్రధాని ప్రభృతుల పర్యటన

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చే వారంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్, కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ కేరళలో పర్యటిస్తారని రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎ.కె. ఆంథోనీ చెప్పారు.

69 స్థానాలకు పోటీచేయాలన్న తమ నిర్ణయంలో పెద్ద మార్పేమీ వుండబోతున్నదు.

ఇందిరాగాంధీకి హీత్ వర్తమానం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

దక్షిణాఫ్రికాకు బ్రిటిష్ ఆయుధాల సరఫరా ప్రతిపాదనపై బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ నుండి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి రెండవ వర్తమానం అందినట్లు తెలియవచ్చింది.

ఆ వర్తమానంలోని అంశాలను వెల్లడించలేదు.

ఆయుధ సరఫరాపై బ్రిటిష్ ప్రధాని నుండి మొదట అందిన లేఖకు శ్రీమతి గాంధి గత మాసంలో జవాబు వ్రాశారు.

ఆఫ్రో - ఆసియాదేశాల తీవ్రవిరసనకు గురైన బ్రిటిష్ నిర్ణయం వచ్చేనెల మొదటివారంలో లుసాకాలో జరుగనున్న ఆలీన దేశాల శిఖరాగ్రసభ చర్చిస్తుందని భావించబడుతున్నది.

జ్యోతిబాసు, నంబూద్రిపాద్‌ల నాట్య ప్రదర్శన

సిండికేట్‌తో ఒప్పందానికి మార్క్సిస్టుల సుముఖత - వార్త.

—By Agreement with Sankar's weekly

కేరళ ఎన్నికల్లో సిండికేట్ ద్వంద్వనీతి వ్యూహం

(ఐ. పి. ఎ)

బెంగుళూరు, ఆగస్టు 10

సిండికేట్ నాయకులు శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్ ఆగస్టు 7 న ఇచ్చిన సమావేశమైన కేరళ మధ్యంతర ఎన్నికల్లో తమ పార్టీ అవలంబించవలసిన ద్వంద్వ నీతి వ్యూహాన్ని రచించారు.

ఈ ద్వంద్వనీతి వ్యూహం మేరకు, ఆటు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఉన్న ప్రజాతంత్ర ఐక్యసంఘటనకు వ్యతిరేకంగానూ, ఇటు మార్క్సిస్టులకు వ్యతిరేకంగానూ సిండికేట్ పోరాడాలని నిర్ణయించారు. అయితే ఆచరణలో మాత్రం. అయిన రన వ్యతిరేక విధానాలకు కొంతవరకు వ్యత్యాసం చెప్పాలని కోరుతున్నట్లు కనబడుతున్నది.

మార్క్సిస్టులకు వ్యతిరేకంగానూ, సంయుక్త సోషలిస్టుపార్టికి సన్నిహితంగానూ, వుండే వైఖరిని చేపట్టాలని సిండికేట్ ఒక దశలో భావించింది. అయితే శ్రీ కామరాజ్ కడగా చేసుకుని ఆ వైఖరిని రద్దుచేసి, ద్వంద్వ నీతి విధానాన్ని అవలంబించడంవలనే తమ ఎన్నికల ఎత్తుగడలను రూపొందించారు.

కేరళ మధ్యంతర ఎన్నికలకు సంబంధించిన సిండికేట్ వ్యూహాన్ని రచించడంలో శ్రీ కామరాజ్ ప్రముఖపాత్ర వహించారని తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ ఆటు కమ్యూనిస్టులకూ, ఇటు మార్క్సిస్టులకూ ఇరువురికీ వ్యతిరేకమైన విధానాన్ని అవలంబించే వ్యక్తి.

అయితే, స్థానిక సర్దుబాట్లు మొదలైన ఎన్నికల ఎత్తుగడల విషయమై మాత్రం కొన్నిచోట్ల మార్క్సిస్టులతో సిండికేట్ ఎన్నికల పొత్తు కుదుర్చుకుంటుంది.

కేరళ మధ్యంతర ఎన్నికలకు సంబంధించిన సిండికేట్ వ్యూహాన్ని రచించడంలో శ్రీ కామరాజ్ ప్రముఖపాత్ర వహించారని తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ ఆటు కమ్యూనిస్టులకూ, ఇటు మార్క్సిస్టులకూ ఇరువురికీ వ్యతిరేకమైన విధానాన్ని అవలంబించే వ్యక్తి.

అయితే, స్థానిక సర్దుబాట్లు మొదలైన ఎన్నికల ఎత్తుగడల విషయమై మాత్రం

దేశవ్యాప్తంగా భూ ఆక్రమణ

కమ్యూనిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి. ల నాయకత్వాన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

కమ్యూనిస్టుపార్టీ, ఎస్. ఎస్. పి.; పి. ఎస్. పి. ల నాయకత్వాన నేడు దేశంలో పెక్కు ప్రాంతాల్లో భూ ఆక్రమణ పోరాటం ప్రారంభమైంది. ఈ పోరాటాన్ని అణిచివేయాలనే దృష్టితో ఇప్పటికి 4 వేల మంది నాయకులు కార్యకర్తలను ఆయా రాష్ట్రప్రభుత్వాలు అరెస్టు చేశాయి. ఒక్క తమిళనాడు ప్రభుత్వమే 3,534 మంది కమ్యూనిస్టు కార్యకర్తలను అరెస్టు చేసింది.

రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధ కాండను ఒడిగట్టినప్పటికి కొన్ని వేల ఎకరాల భూమి నేడు ఆక్రమించబడిందని పై మూడు పార్టీల ప్రతినిధులు చెప్పారు.

ఈ ఉద్యమాన్ని కమ్యూనిస్టుపార్టీ గత నెల నుండి నిర్వహిస్తున్నది. ఎస్. ఎస్. పి, పి. ఎస్. పి. లు ఇప్పుడు రంగంలో ప్రవేశించాయి. కొన్ని రాష్ట్రాల్లో ఈ రెండు పార్టీలు కలిసి, కొన్ని చోట్ల ఎస్. ఎస్. పి స్వయంగా ఈ ఉద్యమం నిర్వహిస్తున్నది.

నేడు అరెస్టయినవారిలో శ్రీ నాథ్‌పాయ్ (పి. ఎస్. పి.) శ్రీ మధులిమాయే (ఎస్.ఎస్. పి.) వున్నారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ దరోగ్ ప్రసాద్ రాయ్ విజ్ఞప్తి పురస్కరించుకొని, భూదాన పిలిచే ఆకాశ మివ్వడానికిగాను జాతుడ్యమాన్ని 3 నెలలు వాయిదావేసే విషయాన్ని పరిశీలిస్తామని బీహార్ రాష్ట్ర (ఎస్.ఎస్.పి.) ప్రధాన కార్యదర్శి శ్రీ బినాయక్ ప్రసాద్ యాదవ్ చెప్పారు.

నేడు బీహార్‌లో ఎస్. ఎస్. పి, లైర్మన్ శ్రీ కర్పూరీఠాకూర్, మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఎం. జోషి, శ్రీ రామానందతివారీలు పాల్గొన్నారు.

ఈ రాష్ట్రంలో తన పోరాటాన్ని పి. ఎస్. పి. తంపారన్ జిల్లాలోని ఒక ప్రాంతానికి పరిమితం చేసింది. కమ్యూనిస్టుపార్టి 15 మంది బడా భూస్వాములపై పోరాటాన్ని ఎక్కుపెట్టింది.

మధ్యప్రదేశ్‌లో అరెస్టులు

భోపాల్‌కు 35కి.మీ.దూరంలోని బిన్‌లాడ్‌లో భోపాల్ నవాబీ బేగంకు చెందిన భూముల ఆక్రమణకు ప్రయత్నించిన కమ్యూనిస్టు కార్యకర్తలను 76 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో మధ్యప్రదేశ్ కమ్యూనిస్టుపార్టి ప్రముఖ నాయకుడు శ్రీ షకీర్ అలీఖాన్ కూడా వున్నారు. శ్రీ షకీర్ అలీ రాష్ట్ర శాసనసభ ఏకైక కమ్యూనిస్టు శాసనసభ్యుడు.

భారత కిసాన్ సభ్ కిసాన్ సంఘటన్ పిలుపునందుకొని నవాబ్‌గంజ్ జిల్లా భూమిలో ప్రవేశించి చెట్లు కొట్టడానికి ప్రయత్నించగా అరెస్టులు జరిగాయి.

ఉత్తరప్రదేశ్‌లో నైనివద్ద ఎస్.ఎస్.పి. కార్యకర్తలు 10 బీఘాల మునిసిపల్ భూమిని ఆక్రమించారు.

మైసూర్‌లో

ఉత్తర మైసూర్‌లో బీదర్ జిల్లాలోని అయబ్బార్ గ్రామంలో 150 ఎకరాల ప్రభుత్వ భూమిని 500 లకు పైబడిన ఎస్. ఎస్. పి. కార్యకర్తలు ఆక్రమించారు.

కమ్యూనిస్టుపార్టి జూలై 1 వ తేదీన ఈ జిల్లాలో భూఆక్రమణ ప్రారంభించింది.

గుజరాత్

గుజరాత్‌లోని సూరత్‌లో మునిసిపాలిటీకి చెందిన భూముల ఆక్రమణకు పూనుకున్న 191 మంది కమ్యూనిస్టు వాలంటీర్లను పోలీసులు అరెస్టుచేశారు.

పంజాబ్ నక్సలైట్ నాయకుల కాల్చివేత

చండీఘర్, ఆగస్టు 9

పంజాబ్‌కు చెందిన ఇద్దరు నక్సలైట్ అగ్రనాయకులు శ్రీ దాలిసింగ్, శ్రీ బాబూ సింగ్‌లను సంగ్రూర్ జిల్లాలో పోలీసులు నేడు కాల్చివేశారు.

సంగ్రూర్ జిల్లాలో బర్నాలా పోలీసుస్టేషన్ ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్ నాయకులకు జరిగినకాల్పులలో వారిద్దరూ మరణించినట్లు పోలీసుల కథనం. వారితో బాటుగా ఈ సందర్భంగానే గుర్తు తెలియని మరోవ్యక్తి కూడా కాల్చివేయబడ్డాడు.

ఈ ఇద్దరు నక్సలైట్ల నాయకులను పెక్కు హత్య కేసుల సందర్భంగా పోలీసులు అన్వేషిస్తున్నారు. వారిని అప్పగించిన వారికి అందించే వేల రూపాయల బహుమానం కూడా ప్రకటించారు.

పంజాబ్‌లోని జాలంధర్, రూపార్, పాటియాలా జిల్లాలలోబాటు సంగ్రూర్ జిల్లా అంతకూడా నక్సలైట్లకు బలమైన కేంద్రం. ఈ పరిణామపై ఇంకా ఇతర వివరాలు అందలేదు.

మంగళగిరి, ఆగస్టు 9

మంగళగిరికి 3 మైళ్ళ దూరంలోని కాజ గ్రామంలో సంతోషి సత్యనారాయణరెడ్డిని గత రాత్రి నిద్రిస్తుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసివేశారు. ఆయన అక్కడి కక్కడే మరణించారు.

నక్సలైటు పేరుతో దేవచంద్రం అరెస్టు

రాజమండ్రి, ఆగస్టు 10

తూర్పుగోదావరి జిల్లా దాతోలు తాలూకా దిండి గ్రామంలో శ్రీ దేవదండ్రం అనే వ్యక్తిని నక్సలైట్ అనే అనుమానంపై అరెస్టు చేశారు.

ఎవిమినవతేదీ రాత్రి 9.30 గంటలకు శ్రీ దేవదండ్రం ఇంట్లో భోజనం చేస్తుండగా ఈ అరెస్టు జరిగింది. శ్రీ దేవదండ్రాన్ని అరెస్టుచేసిన తరువాత పోలీసులు ఎక్కడకు తీసుకుపోయింది తెలియాలేదు.

శ్రీ దేవదండ్రం ఊరు తెలియ నందు వలన ఆయన భార్య, అన్నదమ్ములు అందోళన చెందుతున్నారు.

ప్రభుత్వ రంగంలో స్కూటర్ల ఫ్యాక్టరీ

వెస్పా, లాంబ్రెట్టా స్కూటర్ల ఉత్పత్తి పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

సాలీనా రెండు లక్షల స్కూటర్లను ఉత్పత్తి చేసే ఒక ఫ్యాక్టరీ త్వరలో ప్రభుత్వ రంగంలో ఏర్పడనున్నది.

స్కూటర్ల ఫ్యాక్టరీని స్థాపించుటకై ప్రభుత్వ శాఖలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నవి.

ఇందుకొరకు రక్షణశాఖ పారిశ్రామిక అభివృద్ధి మంత్రిత్వశాఖను సంప్రదించింది. ప్రభుత్వ రంగంలోని ఏర్పరచే స్కూటర్ల ఫ్యాక్టరీని ప్రాగాటూర్స్ కార్పొరేషన్ ఆధ్వర్యాన స్థాపించ-లనిందని రక్షణశాఖ కోరింది.

ప్రోగా టూర్స్ కంపెనీ రక్షణశాఖ ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్నది. ప్రాగాటూర్స్ కంపెనీలో ప్రస్తుతం అవసరమైన మేరకు పనిలేదు. స్కూటర్ ఫ్యాక్టరీ లైసెన్సువస్తే ప్రాగా టూర్స్‌లో పని జరగగలదని రక్షణశాఖ భావిస్తున్నది.

రక్షణశాఖ ప్రతిపాదనను పారిశ్రామిక అభివృద్ధిశాఖ ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

ఉత్పత్తి పెంపుదల

దేశంలోని రెండు పెద్ద స్కూటర్ల ఫ్యాక్టరీలు తమ ఉత్పత్తిని పెంచుకొనుటకు ప్రభుత్వం త్వరలో లైసెన్సు ఇవ్వనున్నది.

దేశంలో ప్రస్తుతం రెండు లక్షలమంది స్కూటర్లకొరకు దరఖాస్తు చేసియున్నారు.

వెస్పా స్కూటర్లను ఉత్పత్తిచేసే బజాజ్ ఆటో ప్రొడక్ట్స్ ప్రస్తుతం ఏటా 30 వేల స్కూటర్లను ఉత్పత్తి చేస్తున్నది.

సంవత్సరానికి లక్ష స్కూటర్లను ఉత్పత్తి చేయగలమని అందుకు లైసెన్సు యివ్వవలసిందని ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన చేసింది.

లాంబ్రెట్టా స్కూటర్లను ఉత్పత్తి చేసే భారత్ ఆటో మొబైల్ ప్రొడక్ట్స్ ప్రస్తుతం ఏటా 30 వేల స్కూటర్లను ఉత్పత్తి చేస్తున్నది. సంవత్సరానికి 80 వేల స్కూటర్లను ఉత్పత్తి చేయగలమని, అందుకు లైసెన్సును యివ్వవలసిందని ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన చేసింది.

వెస్పా స్కూటర్ ఖరీదురూ. 810 తగ్గించుటకు ఉత్పత్తిదారులు సిద్ధంగా వున్నారు.

లాంబ్రెట్టా స్కూటర్ ఖరీదును రు. 150 పెంచుటకు ప్రభుత్వం అంగీకరించింది.

లాంబ్రెట్టా, వెస్పా ఉత్పత్తిదారుల ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. వీరి దరఖాస్తులను ప్రభుత్వం త్వరలో ఆమోదించవచ్చని తెలుస్తున్నది.

ప్రధాని ఇంటిముందు 30 మంది అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ప్రధాని నివాస గృహంముందు ప్రదర్శన చేసిన 30 మందిని పోలీసులు నేడు అరెస్టు చేశారు.

వీరు ప్రజా సోషలిస్టుపార్టికి చెందినవారు.

ఆంధ్రా యూనివర్శిటీ

బి. టెక్ II (ఇంటిగ్రేటెడ్) పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 9

1970 మేలో జరిగిన బి. టెక్ II (ఇంటిగ్రేటెడ్) పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థుల పరీక్ష పరిణాలు యీ క్రింద యిస్తున్నాం:

బి టెక్ II

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 69.70 72 75 76 78 79 82 84 85 86 87 88 89 90 94 95 96 99 101 నుండి 13 17 నుండి 24 26 27 28 29.

థియరీ

ఇంగ్లీసు (ii) లో ఉత్తీర్ణులు: 71 74 77 80 81 83 97 98 100 14 15 16 25 30 31

మాథమాటిక్స్ iii లో ఉత్తీర్ణులు: 71 74 77 80 83 91 92 97 98 100 14 15 25 30 31

మాథమాటిక్స్ IV లో ఉత్తీర్ణులు: 74 77 80 81 92 97 98 100 14 15 16 25 30 31 38.

ఫిజిక్స్ II లో ఉత్తీర్ణులు: 71 74 97 114 125.

కెమిస్ట్రీ II జనరల్ కెమిస్ట్రీలో ఉత్తీర్ణులు: 71 81 83 91 97 98 100 14 16 25 31 33 34 36 37 41.

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ గ్రాఫిక్ స్టాటిక్స్‌లో ఉత్తీర్ణులు: 71 74 77 80 81 83 92 97 98 100 14 16 25 30 31

మెకానికల్ ఇంజనీరింగ్ I లో ఉత్తీర్ణులు: 71 74 77 80 81 83 92 97 98 100 14 16 30 31 40 41.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ I లో ఉత్తీర్ణులు: 71 74 77 80 81 83 91 92 97 100 15 25 30 31.

ప్రాక్టికల్స్

ఫిజిక్స్ II లో ఉత్తీర్ణులు: 71 74 77 80 81 83 91 92 97 98 100 14 15 16 30 31 32 ఎ.

కెమిస్ట్రీ ii లో ఉత్తీర్ణులు: 71 74 77 80 81 83 91 92 97 98 100 14 15 16 25 30 31

మెకానికల్ డ్రాయింగ్ I లో ఉత్తీర్ణులు: 71 74 77 80 81 83 91 92 97 98 100 14 15 16 25 30 31

వర్క్‌షాపు ప్రాక్టిస్ II లో ఉత్తీర్ణులు: 71 74 77 80 81 83 91 92 98 100 14 15 16 25 30 31

98 నెంబర్ పరిణం తరువాత ప్రకటించబడును.

Latest Soviet Publication of Great Importance

A Short History of the Communist Party of the Soviet Union

PP. 390 Rs. 3—25

★

This Book of history tells Briefly how the Communist Party of the Soviet Union emerged, grew and became strong, of its courage in leading the struggle against all the forces of the old world and of its dedication in championing the interests of the working masses and in directing their struggle for Socialism and Communism.

★

Postage Extra. *Order with:*

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road, VIJAYAWADA-2.

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazar, HYDERABAD.

ADMARK

"భారత - సోవియట్ సంబంధాలను దెబ్బతీసే శక్తి ప్రపంచంలో లేదు"

సోవియట్ ప్రధాని కొసిగిన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10

భారత - సోవియట్ మైత్రికి హానిచేయగల తీవ్రమైన శక్తి ఏదీ లేదని సోవియట్ ప్రధాని కొసిగిన్ ఉద్ఘాటించారు.

ఉభయ దేశాల మధ్యగల మైత్రీ సంబంధాలను వక్రంగా చిత్రించడానికి చేసే ప్రయత్నాలు పూర్తిగా అసంబద్ధమైనవని ఆయన స్పష్టీకరించారు.

న్యూఢిల్లీ నుండి వెలువడే ప్రీడియట్ దిన పత్రిక సంపాదక వర్గ అధ్యక్షులు శ్రీ ఇ. నారాయణన్ గత శుక్రవారంనాడు మాస్కోలో కొసిగిన్‌ను ఇంటర్వ్యూ చేశారు.

భారత దేశంతో సంబంధ బాంధవ్యాలను పటిష్టపరచడానికి సోవియట్ యూనియన్ సార్వమైన ప్రతిపాదన చేస్తుందని కొసిగిన్ ఈ ఇంటర్వ్యూలో స్పష్టీకరించారు.

ఉభయ దేశాలమధ్య ఆర్థిక సహకారం ఇతోధికంగా విస్తరించే అవకాశం వున్నదని కూడా ఆయన చెప్పారు.

చైనా-సోవియట్ సంబంధాలు, ఇండో చైనా, వియత్నామీయా, కీలక అయుధాల పరిమితి సంభాషణల మున్నగు అనేక అంశాలపై అడిగిన ప్రశ్నలకు ఈ ఇంటర్వ్యూలో కొసిగిన్ సమాధానాలిచ్చారు.

మాస్కో - ఢిల్లీ సహకారం

ప్రశ్న: సోవియట్ యూనియన్‌పట్ల భారత ప్రజల అనాసక్తి బహుళంగా పెంపొందుతోంది, వారి మైత్రి పటిష్టపరచడం అవుతూ వుంది. సోవియట్ యూనియన్ అందిస్తున్న ఆర్థిక, తదితర సహాయం మాకు అపారంగా ఉపయోగపడుతున్నది. తివివ్యక్తులు యీ ఉభయ దేశాలమధ్య సంబంధాలు యిలా వుంటాయని మీరు భావిస్తున్నారు?

సమాధానం: మన సంబంధాలను జటిలం చేసే ఆర్థిక లేదా రాజకీయ తదితరమైన సమస్యలేవీ సోవియట్ భారత దేశాల మధ్య లేవని మా అభిప్రాయం. మా అభిప్రాయంలో సోవియట్-భారత మైత్రి పటిష్టవంతమైనది. ఉభయ దేశాల ప్రజా హృదయాల్లో అది గాఢంగా వేళూనింది. భారత-సోవియట్ ప్రజల మైత్రికి విఘాతం కల్పించగల తీవ్ర శక్తి ఒకటుందని నేను విశ్వసించను.

మన మైత్రి సంబంధాలను వక్రంగా చిత్రించడానికి చేసే ప్రయత్నాలు పూర్తిగా అసంగతమైనవి. భారత - సోవియట్ దేశాల మధ్య రాజకీయ సంబంధాలు ఇతోధికంగా పటిష్టవంతం కావడానికి, ఉభయ దేశాల మధ్య సమస్యల అవగాహన పెంపొందడానికి, మన ఆర్థిక సహకారం విస్తరించేందుకు సోవియట్ యూనియన్ సార్వమైన ప్రతిపాదన చేస్తుంది.

అలీనవిధాన సూత్రాల ప్రాతిపదికపై గల భారతదేశ శాంతియుత విదేశాంగ విధానాన్ని సోవియట్ యూనియన్ గౌరవంతో పరిగణనతో చూస్తున్నది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన గల భారత ప్రభుత్వం చేపట్టిన ప్రగతిశీల సాంఘిక - ఆర్థికతర్కములపైనం ఇదే వర్తిస్తుంది.

భారతదేశ శాంతియుత్పాదకాభివృద్ధికి విస్తృతమైన అవకాశాలు గలవని మేము విశ్వసిస్తున్నాము. భారతదేశ ప్రజా శ్రమశక్తియు - అపారమైన సహజవనరులు, ప్రగతిపథంలో భారతప్రజల ఆకాంక్ష - ఇవన్నీ తమ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధిపరచడానికి భారత ప్రజలు తమ ప్రయత్నాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయి.

భారత-సోవియట్ ఆర్థిక సంబంధాలు ఇతోధికంగా పెంపొందడానికి అనుకూలమైన పరిస్థితులు వున్నాయని మేము విశ్వసిస్తున్నాము. మన దేశాలమధ్య వాణిజ్య మార్పిడి విషయం చూస్తే సోవియట్ సహాయంతో భారత దేశంలో నిర్మించబడిన సంస్థల ఉత్పత్తులను సోవియట్ యూనియన్ కొనుగోలు చేయడంవంటివాటిలో మరిన అంశాలు మనకు గోచరిస్తాయి.

గతంలో భారత దేశం ఎక్కువగా విదేశాలనుండి సాంకేతిక పరికరాలను, ముడి పదార్థాలను దిగుమతి చేసుకొనేది. ప్రస్తుతం అది ఈ సమస్యలను ప్రత్యేకించి సోవియట్ యూనియన్‌కు ఎగుమతి చేస్తున్నది.

భారత-సోవియట్ ఆర్థిక సంబంధాల అభివృద్ధిలో అనేక పారిశ్రామిక సరళీకృతత్వాలతో పారిశ్రామిక సహకారంలాంటి నూతనరూపాన్ని ప్రత్యేకించి ఈసంవత్సరంలో పేర్కొనాలి.

ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో నూతన పంచవర్ష ప్రణాళిక తుదిరూపం దిద్దుకొంటూవుంది. భారతదేశంలో ఆర్థిక సహకారాన్ని ఇతోధికంగా పెంపొందించే విషయం దీనిలో పేర్కొనబడింది. ఇది ఉభయదేశాల ప్రయోజనాలను తీర్చుతుంది.

సోవియట్-భారత సంబంధాలు అనేక యితర దేశాలకు ఆదర్శప్రాయంగా వుంటాయని చెప్పవచ్చు. దృఢమైన విశ్వాసము, పరస్పర గౌరవం, తోడ్పాటు, ఉభయదేశాల ప్రజల ప్రయోజనాలకనుగుణంగా సంబంధాల విస్తరణ అన్నవి యీ సంబంధాలు.

భారత్-పాక్ సంబంధాలు

ప్రశ్న: తాష్కెంట్ ఒప్పందాన్ని రూపొందించడంలో మీకృషి భారతదేశంలో బహుళంగా ప్రశంసా పాత్రమైంది. ప్రస్తుతం భారత-పాకిస్తాన్ మధ్య గల పరిస్థితి, తాష్కెంట్ ఒప్పందాన్ని అమలుపరచడాన్ని ప్రతిబింబిస్తుందని మీరు అనుకుంటారా? పాక్ అధ్యక్షులు యాహ్యాఖాన్ సోవియట్ పర్యటనసందర్భంలో మీరు చేసిన ఉన్యాసాలలో ఒక దానిలో, భారత - పాకిస్తాన్ సంబంధాలు మూడవ దేశప్రమేయానికి వేటికి హానికలిగించవని మీరు చెప్పిన విషయాన్ని, ఈ సందర్భంలో గుర్తు చేయదలిచాను. సోవియట్ - భారతదేశాలమధ్యగల ప్రత్యేక సంబంధాలను దృష్టిలో వుంచుకొని మీరు ఈ సందర్భంలో ఇంకేదైనా ప్రకటన చేస్తారా?

సమాధానం: పాక్ అధ్యక్షులు యాహ్యాఖాన్ జూన్ మాసంలో సోవియట్‌లో పర్యటించారు. సోవియట్, పాకిస్తాన్ సంబంధాలను ఇతోధికంగా పెంపొందించడానికి యాహ్యాఖాన్‌తో మేము అనేక సంభాషణలు ఉద్దేశించబడినవి. అదే సమయంలో భారత-పాకిస్తాన్ మధ్య మామూలు సంబంధాలను నెలకొల్పడానికి మార్గాలను వైతం మేము అన్వేషించాము.

భారత్ పాకిస్తాన్ మధ్య దీర్ఘకాలంగా అవసరమైనదిగా వున్న ఏర్పాటులకైన సమస్యలను పరిష్కరించేందుకు తోడ్పడడానికి మాకున్న మేము ప్రయత్నించాము.

ఈ సంభాషణల రహస్యమైనవేమీకావు. ఈ సంభాషణల ఫలితాల గురించి సంయుక్త ప్రకటన విడుదల చేశాము.

సోవియట్ - పాకిస్తాన్ సంప్రదింపులు భారత-పాకిస్తాన్ సంబంధాలకు ఎలా తీరులోనూ హాని కలిగించవని మేము పూర్తి ధైర్యంతో చెప్పగలం. అంతేగాక ఈ ఉభయ దేశాలను సన్నిహితం చేసేందుకు తోడ్పడడానికి మా సంభాషణల సమయంలో మేము సాధ్యమైనదంతా చేశాము.

ఈ సంభాషణల్లో వైఖరి తాష్కెంట్ నగర విడ్డయాలనే అనుసరించాము. అయినప్పటికీ భారత-పాకిస్తాన్ మధ్యగల సమస్యల పరిష్కారం భారత - పాకిస్తాన్ దేశాలమీదనే ఆధారపడి వుంటుందన్న విషయం మీకు తెలుసు.

ఈ సమస్యల పరిష్కారానికి ఉభయ పక్షాలు తమస్థితిని కొనసాగిస్తాయని, భారత, పాకిస్తాన్ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా, అసియాలో శాంతిస్థాపన లక్ష్యం దృష్ట్యా, విడ్డయాలు గైకొంటాయని మేము ఆశిస్తున్నాము. తాష్కెంట్ ఒప్పందం అమలు జరిగేందుకు మావరకూ మేము సాధ్యమైన ప్రతి కృషి చేస్తాము.

సోవియట్ - చైనా సంప్రదింపులు

ప్రశ్న: సోవియట్ యూనియన్-చైనాల మధ్యసంప్రదింపుల్లో ప్రగతిసాధించబడినదా? పెకింగ్‌లోని చైనాదౌత్య ప్రతినిధివర్గం మాస్కోలోని చైనాదౌత్య ప్రతినిధివర్గం మధ్య న్యాయం రాయబారుల స్థాయిలో వ్యవహరిస్తున్నాయి. ఉభయ దేశాల సంబంధాలలో మెరుగుదలను ఇది సూచిస్తుందని అర్థమా?

సమాధానం: చైనాతో మానసంబంధాలను మామూలుస్థితికి తిరుగొని రావాలన్నది సోవియట్ దృఢవైఖరి. ఈ వైఖరిలో మార్పేమీ లేదు. సోవియట్, చైనా సంబంధాల విషయంలో మా దృక్పథాలిటీలోనూ ఇదే లక్ష్యంతోనే మేము వ్యవహరిస్తున్నాము. ఉభయ ప్రభుత్వాల ప్రతినిధి వర్గాలమధ్య పెకింగ్‌లో సంభాషణలు కొనసాగుతున్నాయి. రాయబారుల చర్చలికై ఒప్పందం జరిగింది. సోవియట్ రాయబారి త్వరలోనే పెకింగ్ వెళతాడు చైనా రాయబారి మాస్కో రాబోతున్నాడు.

సోవియట్ యూనియన్ - చైనాల మధ్య సంబంధాలను మామూలు స్థితికి తీసుకరావడానికి ఉపయోగా వాటి విషయమై చేయడానికి ప్రయత్నంలోని కొన్ని శక్తులు పని చేస్తున్నాయి. అంతేగాక ఈ ఉభయ దేశాల మధ్య సంప్రదింపులు జరగాలని ఇవి కోరుకుంటున్నాయి. ఈ ఉద్దేశంతోనే ఇవి కవ్వింపు దర్శనాలు వూపుకుంటున్నాయి. ప్రత్యేకించి సామ్రాజ్యవాదులు ప్రచారం ఇచ్చేదే కాక, కొన్ని అమెరికా వార్తా పత్రికలు ప్రత్యేకించి ఈ రంగంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. సోవియట్ - చైనా సంబంధాలు మెరుగు కావాలని అమెరికాలోని కొన్ని వర్గాలు వాంఛించడంలేదు.

ఉదాహరణకు "వాషింగ్టన్ ఈవెనింగ్ స్టార్" విన్న ఒక కవ్వింపు వార్తను ప్రచురించింది. "చైనా - సోవియట్ యూనియన్లు మధ్యప్రాచ్యంలో సహకారం నూతన సంప్రదింపుకు సంసిద్ధ మౌతున్నట్లు గోచరిస్తున్నది. చైనాపై రష్యన్లు ముందు దాడి చేసే అవకాశం వుంది. విక్టర్ ప్రభుత్వం లోని ఉన్నతవర్గాలు దీనిని అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నాయి" అని ఈ వార్త.

ఇలాంటి వార్తలు అమెరికా పత్రికల్లో ఒక పథకం ప్రకారం ప్రచురిస్తూన్నారు. వాటికి మేము అవకాశం ఎరిగోయాము. చైనాపై దాడికి సోవియట్ యూనియన్ సన్నద్ధ మౌతున్నదనే ఊహాజనితమైన కవ్వింపుడు మాత్రమేనని నేను అధికారయుతంగా చెప్పగలను.

సోవియట్-చైనా సంబంధాలకు సంబంధించిన సమస్యలన్నింటినీ సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని, సోవియట్, చైనాలమధ్యమామూలు సంబంధాలు ఏర్పడడానికి గల అవకాశాలన్నింటినీ తొంగిచూడాలని మేము వాంఛిస్తున్నామని దృఢంగా చెప్పగలను.

అంతర్జాతీయ పరిస్థితి

ప్రశ్న: ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిపై వ్యాఖ్యానిస్తారా? సుదీర్ఘ శాంతి సాధనకు గత కొన్ని మాసాల్లో అవకాశాలు పెరిగాయా? సన్నగిల్లాయా? ప్రపంచాన్ని ఆయుధాల బారునుండి విముక్తి చేయడానికి కీలకాయుధాల పరిమితి సంభాషణలు ఏ మేరకు తోడ్పడతాయి? ప్రాంతీయ ఉద్రిక్తతలు, వివాదాలు రాజకీయ పరిష్కారం కంటే సైనిక పరిష్కారాన్నే సూచిస్తున్నవా?

సమాధానం: సోవియట్ కమ్యూనిస్టు పార్టీ, సోవియట్ ప్రభుత్వమూ ప్రపంచ వ్యవహారాల్లో స్పష్టమైన, దృఢమైన వైఖరిని అనుసరిస్తున్నాయి. ప్రపంచంలో ఉద్రిక్తతలను సడలించడం, ప్రస్తుత సాయుధ సంఘర్షణలను నివారించడం, దేశాల మధ్య సంఘర్షణలను నిరోధించడానికి చేయగలిగినంత కృషిచేయడం మా విధానం.

ఈ విధానాన్ని మొత్తం సోవియట్ ప్రజానీకం ఎక్కువగా ఆమోదించి బలపరుస్తున్నారు. శాంతి పరిరక్షణా ప్రయోజనం దృష్ట్యా, ఉద్రిక్తతను పెంచడానికి బదులు ఉద్రిక్తతను సడలించడానికై ప్రపంచ పరిస్థితి ప్రధానిగం చేసేందుకు సోవియట్ యూనియన్ అనేక చర్యలను గైకొంటున్నది. ప్రత్యేకించి వివిధ అంతర్జాతీయ సంబంధాల ద్వారాను, ఐ.రా. సభ ద్వారాను, అణ్వస్త్రాల ఎత్తివేతతో మా సంప్రదింపుల ద్వారాను, యీ చర్యలు మేము తీసుకొంటున్నాము.

కీలక అయుధాల పరిమితిపై మేము అమెరికాతో సంభాషణలు జరిపిన విషయం పత్రిక అర్థమవీతో బహిరంగపరచి ఉపయోగ విపరీతన ఒప్పందం చేసుకొన్నవిషయం మీకు తెలుసు

ఈ సందర్భాలన్నింటిలో అత్యంత తీవ్రమైన అంతర్జాతీయ సమస్య లన్నింటినీ, రాజకీయంగా పరిష్కరించడానికే మేము కృషి చేశాము. ఉదాహరణకు వియత్నామీయా సంక్షోభాన్ని రాజకీయంగా పరిష్కరించడానికి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులతో కలిసి పని చేస్తున్నాము. ఇండో చైనాలో అమెరికా సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న దుర్మార్గమైన యుద్ధాన్ని నిర్మూలించడానికి చేయగలిగినదంతా చేస్తున్నాము.

సైనిక పరిష్కారాలకంటే రాజకీయ పరిష్కారాలను సాధించాలన్న ఆశతో ప్రస్తుతం ప్రపంచ సంస్థలో దేశాల మధ్య లేదా కొన్ని దేశాల బృందాల మధ్య విస్తృతమైన సంభాషణలు కొనసాగించబడుతున్నాయి.

కీలకాయుధాల పరిమితి

ఇక కీలకాయుధాల పరిమితి విషయంలో సోవియట్ - అమెరికా సాగిస్తున్న సంభాషణల గురించి. సోవియట్ యూనియన్, అమెరికాలు అణు మిస్సైల్ ఆయుధాలను భారీ ఎత్తున కలిగివున్న విషయం మీకు తెలుసు. కీలాయుధాల పరిమితి సంభాషణలను గత సంవత్సరం హెల్సింకీలోనూ, వియన్నాలోనూ మేము చిత్తశుద్ధితో కొనసాగిస్తున్నాము. ఈ విషయమై పరస్పర ఆమోదయోగ్యమైన అవగాహనను సాధించడం ప్రపంచ ప్రజానీకాని కంటికి అత్యంత గొప్పపని విషయమైన అయుధ పోటీ నివారణకు ప్రధాన తర్కం అవుతుందని సోవియట్ యూనియన్ విశ్వసిస్తున్నది.

యూఎస్‌లో జటింగాపున్న అంతర్గత విషయాలలో వైఖరి శాంతి పరిరక్షణ దృష్ట్యా ద్వైపాక్షిక, బహుపాక్షిక ప్రాతిపదికపై పరస్పర ఆమోదయోగ్యమైన నిర్ణయాలు కనుగొనవచ్చునని సోవియట్ యూనియన్ - వియత్నామ్ మధ్య జరిగిన ఒప్పందం నిరూపిస్తున్నది.

ఉభయ పక్షాలమధ్య నిర్మాణ ఈ అవగాహన మా దృష్టిలో ప్రధానమైన రాజకీయ సంపదను. యూఎస్‌లోనూ, ప్రపంచం మొత్తంలోనూ ఎదిగిన పరిస్థితిని సరిచేయడానికి ఇది తోడ్పడుతుందని భావిస్తున్నాము.

పశ్చిమాసియా పరిస్థితి

మీకు మరొక ప్రశ్న పశ్చిమాసియా పరిస్థితికి సంబంధించినది. మొదటినుండి సోవియట్ యూనియన్ ఈ ప్రాంతంలో రాజకీయ పరిష్కారాన్ని బలపరుస్తూవుంది. సహజంగా ఇలాంటి పరిస్థితుల దుర్మార్గమణ దాన్లకు ప్రయోజనం చేకూర్చదని సోవియట్ భావన. భద్రతామండలి తీర్మాన ప్రాతిపదికపై అరబ్ ఆక్రమిత భూభాగాలనుండి ఇజ్రాయిల్ సైనికులు పూర్తిగా ఉపసంహరించుకునే మరకుండా పశ్చిమాసియాలో సుస్థిర శాంతి స్థాపన. రాజకీయ పరిష్కారం సాధ్యం, ఈ మార్గం అరబ్ దేశాల ప్రయోజనాలకూ, ఆ ప్రాంతంలోని సకల దేశాల ప్రయోజనాలకూ అనువైనదని.

ఈ సమస్యపై భారత ప్రభుత్వ వైఖరిని మేము అభినందిస్తున్నాం. దుర్మార్గమణవాదులు అక్రమించుకొన్న భూభాగాలన్నింటినీ ఖాళీ చేయాలని, వియత్నామీయాలో సుస్థిర శాంతిని స్థాపించాలని భారత ప్రభుత్వం కోరుకున్నది. భిన్నదేశాలకు విర్యమాన్ని తక్షణమే అమలు జరపాలని భారత్ - సోవియట్ యూనియన్‌లు మరల శాంతికామక దేశాలన్నింటికీ, కోరగలవు.

ఇ. రా. స. ప్రధానకార్యదర్శి ప్రత్యేక దూత డా॥ కాంగ్ కృషికి మా తోడ్పాటు ఎల్లప్పుడూ వుంటుంది. పశ్చిమాసియా సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనడంలో ఆయా దేశాలతో సంప్రదింపులు జరగడాన్ని మేము హర్షిస్తున్నాము.

ఇండో-చైనాలో అద్యంతన దానికో శాంతి సాధనకు అవకాశం వుందాని మీరు అడుగుతున్నారు.

ఈ సమస్య పరిష్కారానికి వైఖరి సోవియట్ యూనియన్ రాజకీయ పరిష్కారాన్నే బలపరిస్తున్నది. తమ వ్యవహారాలను ఎలాంటి విదేశీ జోక్యంలేకుండానే స్వతంత్రంగా పరిష్కరించుకునేందుకు ఇండో చైనా దేశాలకు గల హక్కును సోవియట్ యూనియన్ ఖచ్చితంగా గౌరవిస్తుంది.

అమెరికా దూర్మార్గమణకు వ్యతిరేకంగా వియత్నాం, కాంబోడియా, లావోస్ ప్రజానీకం కొనసాగిస్తున్న పోరాటానికి సోవియట్ యూనియన్ తదితర సోషలిస్టు దేశాలు పూర్తి తోడ్పాటునిస్తున్నవి. ఇండోచైనాలో రాజకీయ పరిష్కారం సాధించాలన్న సమస్యపై ఉత్తర వియత్నాం ప్రభుత్వం, దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వం కాంబోడియా జాతీయ ఐక్యసంఘం, లావోస్‌లోని దేశభక్తియుత సంఘటనల వైఖరిని సోవియట్ బలపరుస్తున్నది. అమెరికా వైఖరి ఈ పరిష్కారానికి ప్రధాన అవరోధంగావుంది. అమెరికా ఆధ్యక్షులు నిక్సన్ ఇటీవల చేసిన ఒకప్రకటనలో వియత్నాంలో ఏ రూపంలోనూ మిశ్రమ ప్రభుత్వంఏర్పడడానికి అమెరికా వ్యతిరేకమని తెగేసి చెప్పాడు. ఇది అమెరికా పూర్వవైఖరి నుండి వెనుకడుగు వేయడమే. వియత్నాం పరిస్థితిని జటిలం చేయడానికి ఇది తోడ్పడుతుంది.

ఇండోచైనాలో అమెరికా తన సామ్రాజ్యవాద కాంక్షను తీర్చుకొనడానికి ఒక దేశానికి వ్యతిరేకంగా మరోదేశాన్ని రెచ్చగొట్టి, ఆ ప్రాంతంలో దేశభక్తియుత శక్తులను వ్యతిరేకంగా వియత్నాం జాతీయులనే జరాడానికి పురికొల్పి అమెరికా చేస్తున్న ప్రయత్నాలు విపరీతాలకు తన్నవు.

గుజరాత్‌లో

10 వేలమంది హరిజనుల ప్రదర్శన

సిండికేటు ఘాతుకాలకు నిరసన; పోలీసు దమనకాండను గర్హిస్తూ ముఖ్యమంత్రికి మెమోరాండం

గాంధీనగర్, ఆగస్టు 9

తమ ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా డిమాండ్ చేస్తూ 10000 మంది హరిజనులు వూరేగింపుతో వెళ్ళి ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్‌కు మెమోరాండం సమర్పించారు.

ఈప్రదర్శనకు నాయకత్వం వహించిన అధికార కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ దయాభాయ్ పార్మర్ పత్రికలవారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి హరిజనులకు రక్షణ కల్పిస్తామని హామీయిచ్చినట్లు తెలియచేశారు.

పోలీసుల దమనకాండ అగవర్గాల వారి దాడులవల్ల ఎక్కువమంది తండ్రడుతున్నారని ముఖ్యమంత్రికి మెమోరాండంలో తెలియచేశాము. కొన్ని జిల్లాలలో వడుకుండి కలిగిన సిండికేట్ నాయకులకు కూడా ఈ హత్యలతో సంబంధ మున్నదని అమెమోరాండంలో తెలియచేశాము.

పోలీసుల నిర్వంధకాండపై కేంద్ర గూఢచారి శాఖచే దర్యాప్తు జరిపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసి వారు ఆ మెమోరాండంలో ముఖ్యమంత్రిని కోరారు.

తమ ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా డిమాండ్ చేస్తూ 10000 మంది హరిజనులు వూరేగింపుతో వెళ్ళి ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్‌కు మెమోరాండం సమర్పించారు.

గాంధీనగర్, ఆగస్టు 9

తమ ప్రాణాలకు రక్షణ కల్పించవలసిందిగా డిమాండ్ చేస్తూ 10000 మంది హరిజనులు వూరేగింపుతో వెళ్ళి ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్‌కు మెమోరాండం సమర్పించారు.

ఈప్రదర్శనకు నాయకత్వం వహించిన అధికార కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ దయాభాయ్ పార్మర్ పత్రికలవారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి హరిజనులకు రక్షణ కల్పిస్తామని హామీయిచ్చినట్లు తెలియచేశారు.

పోలీసుల దమనకాండ అగవర్గాల వారి దాడులవల్ల ఎక్కువమంది తండ్రడుతున్నారని ముఖ్యమంత్రికి మెమోరాండంలో తెలియచేశాము. కొన్ని జిల్లాలలో వడుకుండి కలిగిన సిండికేట్ నాయకులకు కూడా ఈ హత్యలతో సంబంధ మున్నదని అమెమోరాండంలో తెలియచేశాము.

పోలీసుల నిర్వంధకాండపై కేంద్ర గూఢచారి శాఖచే దర్యాప్తు జరిపించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరవలసి వారు ఆ మెమోరాండంలో ముఖ్యమంత్రిని కోరారు.

అజయ్‌ముఖర్జీ సభపై బాంబులు

కలకత్తా, ఆగస్టు 9

బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ప్రసంగిస్తున్న ఒక సభ సమీపంలో నేడు ఎవరో ఒక తుంటరి రెండు బాంబులు విసిరారు. మధ్యకలకత్తాలో శ్రద్ధానంద్‌పార్కులో ఆగస్టు విప్లవ దినం సందర్భంగా ఈ సభ ఏర్పాటు చేయబడింది.

"ఇవి బాధ్యత నాపై వున్నది. కొందరు వ్యక్తులుచేసే దన్నట్లు. అదుపులు మేము ఎన్నుకున్న మార్గాన్నుండి మమ్మల్ని మార్చలేవు" అని ఆమె అన్నారు.

"మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రభుత్వం దృఢంగా నిశ్చయించుకున్నది. మతతత్వ, అభివృద్ధివిరోధక శక్తులు కూడ జట్టుకట్టుతున్నాయి. ప్రభుత్వానికి ప్రమాదం కలిగిస్తాయి. ప్రజలు ఒక త్రాటిపైనిలిస్తే యీ శక్తులను ఎదుర్కొనవచ్చు" అని ఆమె అన్నారు.

దేశ సమైక్యతకు యువకుల కృషి

ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

దేశసమైక్యతను బలపరచుటకుయువకులు ప్రతిజ్ఞ తీసుకోవాలని ప్రధాని శ్రీమతిఇందిరా గాంధి నేడిక్కడ అన్నారు.

ఢిల్లీ ప్రదేశ్ యూత్ కాంగ్రెసు "యూత్‌డే" సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సభలో ఆమె నేడు ప్రసంగించారు. పౌర సరఫరాల మంత్రి శ్రీ కరణ్‌సింగ్ అధ్యక్షత వహించారు.

యువకులు ఇరవయ నాయకత్వంకోసం ఎదురు చూడగూడదని ప్రధాని అన్నారు. తమకు తాముగా దృఢసంకల్పులై ముందుకు నడవాలన్నారు. దేశంలో పరిస్థితి మరియు ప్రజాస్వామ్యవాదంలో వయసినియుకు కృషి చేయాలన్నారు.

యువతరంలో ఏర్పడిన నిస్పృహకు శేషలం నిరుద్యోగం, ఆర్థిక కారణాలుమాత్రమే కావన్నారు. ప్రసంధ్యాపరిణామాయువకులలో నిస్పృహవుందని ఆమె అన్నారు.

భారతదేశం పేదరికాన్ని, వెనుకబడ్డతనాన్ని ఎదుర్కొనే పోరాటంలో వున్నదని ఆమె అన్నారు.

కాంగ్రెసునుంచి ఇటీవలవిడిపోయినవారు అభివృద్ధి విరోధకులుగా చేయుచు కలవటం తనకు ఆశ్చర్యకరంగాలేదని ఆమె అన్నారు.

"23 సంవత్సరాల్రాజకీయం పరిష్కారమైన సమస్యలను తిరిగి లేవనెత్తాలని కొందరు తమ స్వార్థం కొరకు ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రజాకర్షిన్న వాగ్దానాలను తప్ప నెరవటం సాధ్యంకాదు" అని ఆమె అన్నారు.

"పెద్ద బాధ్యత నాపై వున్నది. కొందరు వ్యక్తులుచేసే తప్పుల్లు. అదుపులు మేము ఎన్నుకున్న మార్గాన్నుండి మమ్మల్ని మార్చలేవు" అని ఆమె అన్నారు.

"మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రభుత్వం దృఢంగా నిశ్చయించుకున్నది. మతతత్వ, అభివృద్ధివిరోధక శక్తులు కూడ జట్టుకట్టుతున్నాయి. ప్రభుత్వానికి ప్రమాదం కలిగిస్తాయి. ప్రజలు ఒక త్రాటిపైనిలిస్తే యీ శక్తులను ఎదుర్కొనవచ్చు" అని ఆమె అన్నారు.

బియస్‌సి స్పోర్ట్స్ జోళ్లు

అలసటే అనిపించదు

పాదాలకు బాగా పట్టి వుంటాయి

చిక్కగా నేసిన గుడ్డతోడి పైభాగం, రాపిడి ఎక్కువుండే చోట్ల దృఢంగా చేసారు. రాపిడికి పోటికి తెక్కుచెడరవు. కంటికింపైనవి. బాగా ప్రి. గట్టిగా పట్టివుండి సదుపాయంగా వుండేలా జాగ్రత్తగా తయారు చేసారు. వాటి రబ్బరు సోల్పుకున్న పూపు మెత్తదనంవల్ల గట్టిదేలు మీద గెంతినా పరుగెత్తినా నొప్పి వుండదు.



తయారు చేయువారు
బాబా షా కంపెని ప్రైవేట్ లిమిటెడ్

కిర్లోస్కర్ ఎంజిను

ఒకదానిని

బ్యాంక్‌లోన్ సహాయముతో

తీసుకోండి



కొద్దిపాటి డబ్బును చెల్లించండి

మిగిలినదానిని బ్యాంకువారు అప్పుగా తీరుస్తారు.

మీ దగ్గర్లోని కిర్లోస్కర్ వారి ఉత్పత్తుల వ్యాపారి ఈ విషయంలో మీకు మంచి చెడ్డలు చెప్పి సహాయపడును.

Kirloskar

ఉత్తమమైన డీసెల్ ఎంజిన్ల ఉత్పత్తిదారులు
కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్
కిర్కీ, పూనా-3 (ఇండియా)

Form & Bay/KO-7016 TL

"® Registered User-Kirloskar Oil Engines Ltd., Poona-3"

అథరైజ్డ్ డీలరు: నాలమచ్చు కొండయ్య & కం., ఉస్మాన్‌గంజ్, కరీంనగర్.
డిస్ట్రిబ్యూటర్: గుంటి & కం. ప్రై. లి. 128, మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాద్.
అథరైజ్డ్ డీలర్లు: 1. నాగార్జున ట్రేడర్స్, శుభాష్‌రోడ్, నల్లగొండ. 2. హైదరాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రై. లిమిటెడ్; యం. జి. రోడ్, సికింద్రాబాద్, న్యూ బస్ స్టాండ్, మహబూబ్‌నగర్.
డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 3.8/23, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
అథరైజ్డ్ డీలర్లు: శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్‌రోడ్, విజయనగరం-1; మెయిన్‌రోడ్, శ్రీకాకుళం; పాత మున్సిపల్ ఆఫీసు రోడ్, విజయవాడ; మున్సిపల్ బిల్డింగ్స్, కర్నూలు. 2. వీరభద్ర అయిరన్ ఫౌండ్రీ, బసివిరెడ్డిపేట, నిడదవోలు 3. శివ ఇంజనీరింగ్ కంపెనీ, స్టేషన్ రోడ్, గుంటూరు. 4. విక్టరీ ట్రేడర్స్, సుభద్రపేట, నెల్లూరు.

విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: నేమురుపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర గార్డు ప్రింటర్స్, విజయవాడ-4